WWW.KALAMNIGHA.COM

కలం నిఘా

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ సోమవారం 18 నవంబర్ 2024

సంపుటి: 14, సంచిక: 229, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## ఢిల్లీకి చేరిన లగచర్ల వివాదం

### నేడు జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు



హైదరాబాద్ నవంబర్ 17 (నిఘా న్యూస్): లగచర్ల ఫార్మా బాధితులు తమ న్యాయ పోరాటాన్ని ఉధృతం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అరాచక కాండపై ఇప్పటికే రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేసిన బాధితులు. జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే వారు ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు. బీఆర్ఎస్ ..మిగతా 2లో

## నటి కస్తూరికి రిమాండ్



చెన్నై నవంబర్ 17 (నిఘా న్యూస్): తమిళ నటి కస్తూరికి చెన్నైలోని ఎగ్మోర్ కోర్టు ఈ నెల 29 వరకు రిమాండ్ విధించింది. దీంతో పోలీసులు పుఝల్ సెంట్రల్ జైలుకు కస్తూరిని తరలించారు. శనివారం రాత్రి హైదరాబాద్‌లో కస్తూరిని చెన్నై పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. తెలుగువారిపై అభ్యంతరకర ..మిగతా 2లో

## బీఆర్ఎస్ గ్రాఫ్ పెంచేందుకే...

# బీజేపీ నిద్రలు

### బీఆర్ఎస్ గ్రాఫ్ పడిన ప్రతీసారి కిషన్ రెడ్డి బయటకి వస్తారు



సబర్మతి రివర్ ఫ్రంట్‌కి ఒక న్యాయం, మూసీ రివర్‌కు మరో న్యాయమా

- మూసీ నిద్రతో ఏం తెలుసుకున్నారో చెప్పండి
- మూసీ ప్రాజెక్టు ఆపేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కు
- డీపీఆర్ వచ్చాక ఎక్కడ రిటర్నింగ్ వాల్ కట్టాలో తెలుస్తుంది
- ఎవరికి అన్యాయం జరగకుండా చూసుకునే బాధ్యత తమ ప్రభుత్వానిది
- నాతో పాటు మూడు నెలలు కలిసి నిద్ర పోదాం రండి
- ఫోటో షూట్ కోసమే మూసీ నిద్ర
- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు

హైదరాబాద్ నవంబర్ 17 (నిఘా న్యూస్): మూసీ ప్రాజెక్టు ఆపేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఫోటో షూట్ కోసం మూసీ నిద్ర చేశారని అన్నారు. బస చేసే ముందు ఆ ప్రాంతంలో దోమల మందు, ఈగల మందు కొట్టారు. మూడు నెలలు అక్కడ ఉంటే ప్రజల అవస్థలు తెలుస్తాయని పేర్కొన్నారు. మూసీ పక్కన మూడు నెలల బస చేయండని మా సీఎం సవాల్. నేను కూడా వస్తాను. మీరు నేను ఇద్దరం కలసి మూడు నెలలు అక్కడ బస చేద్దాం రండి అని సవాల్ చేశారు. అక్కడి ప్రజలు అనారోగ్యాల పాలు అవుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ గ్రాఫ్ పడిన ప్రతీసారి కిషన్ రెడ్డి బయటకి వస్తారు. బీఆర్ఎస్ ను ప్రొటెక్ట్ చేయడానికి కిషన్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఒక్కరోజు నిద్ర చేసి ఏం సాధించారని పీసీసీ చీఫ్ ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధికి ఎందుకు అడ్డుపడు తున్నారు. సబర్మతి రివర్ ఫ్రంట్‌కి ఒక న్యాయం మూసీ రివర్‌కి ఒక న్యాయమా అని ప్రశ్నించారు. మూసీ నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇచ్చి ఆదుకుంటాం. వారి పిల్లలకు విద్య అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రపంచంతో తెలంగాణ పోటీ పడుతుంది అనగానే వీళ్లకు భయం పట్టుకుందని అన్నారు. గుజరాత్‌ను ఎక్కడ తెలంగాణ వెనక వేస్తుందో అన్న భయం బీజేపీని వెంటాడుతుందని పేర్కొన్నారు. ప్రళయాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని హెచ్చరిస్తున్నారు. ఒక్కరోజు నిద్రతో అక్కడి ప్రజల అవస్థలు ఏం తెలుసుకున్నారో చెప్పండని ప్రశ్నించారు. డీపీఆర్ వచ్చాక ఎక్కడ రిటర్నింగ్ వాల్ కట్టాలో తెలుస్తుంది. ఎవరికి అన్యాయం జరగకుండా చూసుకునే బాధ్యత తమ ప్రభుత్వానిదని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. పదేళ్లు తెలంగాణ అభివృద్ధి కుంటు పడింది. అభివృద్ధిలో తెలంగాణ మార్పు చూస్తారు. తెలంగాణ రైజింగ్ గా ముందుకు వెళ్తుందని తెలిపారు. మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని పేర్కొన్నారు. కిషన్ రెడ్డి కాళ్ళకు సాక్సులు వేసుకొని నిద్రపోయారు. అంటే అక్కడ ఎన్ని దోమలు ఉన్నాయో అర్థం అవుతుంది.. బీజేపీ, బీఆర్ఎస్ ఎవరికి ఆపద వచ్చినా ఒకరిని ఒకరు పరస్పరం ఆదుకుంటున్నారని పీసీసీ చీఫ్ తెలిపారు.

## మూసీ భయం సృష్టించి తొమ్మిది మందిని

# పొట్టన పెట్టుకున్న రేవంత్



పేదల ఇండ్లు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా

మూసీలో డ్రైనేజీ కలవకుండా ప్రత్యామ్నాయం ఏది ?

మూసీ నిద్రలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి

అంబర్ పేట నవంబర్ 17(నిఘా న్యూస్): పేదల ఇండ్లు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా అని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. పేద ప్రజల పైన రాష్ట్ర ప్రభుత్వం యుద్ధం ప్రకటించి ఇండ్లు కూల్చుతుందన్నారు. అంబర్ పేట నియోజక వర్గం గోల్నాక డివిజన్ తులసీరాంనగర్ (లంక) బస్తీలో మూసీ నిద్రలో భాగంగా కిషన్ రెడ్డి బస్తీ నివాసి శంకరమ్మ ఇంట్లో నిద్ర చేశారు. ఉదయం అల్పాహారం కూడా అక్కడే చేశారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ పేద ప్రజల ఇండ్ల పై బుల్డోజర్లు ఎక్కిస్తాం, అడ్డమొచ్చిన వారిపై తొక్కిస్తా మంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటున్నారని, ఎప్పుడు బుల్డోజర్లతో తమ ఇండ్లు కూల్చుతారేమోననే భయంతో స్థానిక ప్రజలు బతుకుతున్నారన్నారు. శంకరమ్మ భర్త రిక్షా నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారని, తన నలుగురు కుమారులు నాలుగు ఫ్లోర్లలో నివాసముంటున్నారని. గత 30 ఏండ్లుగా ఇక్కడే నివాసముంటున్న వారు సీఎం ఇండ్లు కూల్చుతామంటే ఎక్కడికి వెళ్లాలంటూ ఆవేదన చెందుతున్నారని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఇంటింటికి కూడా ఒక శంకరమ్మ కనబడుతుం దని, వారి బాధ వినబడుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇండ్లు కూల్చుతామని ప్రకటించిన తర్వాత భయం,ఆవేదనతో దాదాపు 9 మంది గుండెపోటుతో మరణించారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజాపరిపాలన అన్నారని,కానీ పేదల ..మిగతా 2లో

## విశ్వసుందరిగా డెన్మార్క్ సుందరి



న్యూఢిల్లీ నవంబర్ 17 (నిఘా న్యూస్): మిస్ యూనివర్స్ పోటీల్లో డెన్మార్క్‌కు చెందిన 21 ఏళ్ల విక్టోరియా కెజార హెల్విగ్ విజేతగా నిలిచింది. మెక్సికో వేదికగా జరిగిన మిస్ యూనివర్స్ 2024 పోటీల్లో 125 మంది పోటీ పడగా, విక్టోరియా విశ్వసుందరి కిరీటాన్ని దక్కించుకుంది. ఆదివారం జరిగిన మిస్ యూనివర్స్ ..మిగతా 2లో

## నైజీరియాతో భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం

ఓ కొత్త అధ్యాయానికి నాంది: ప్రధాని మోదీ

2



## మోడీ, ఆదాని బందిపోటు ముఠా

### మహారాష్ట్రను దోచుకునేందుకు వస్తున్నారు

### మహా ఎన్నికల ప్రచారంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి



ముంబై నవంబర్ 17 (నిఘా న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ తో పాటు మిత్రపక్షాల అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా మోదీ, అదానీపై ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. గుజరాత్ నుంచి ప్రధాని, అదానీ ముంబైను దోచుకోవడానికి వస్తున్నారంటూ ఆరోపించారు. బీజేపీ బందిపోటు ముఠాను తరిమికొట్టాలని మహారాష్ట్ర ఓటర్లకు పిలుపునిచ్చారు. బీజేపీ వెన్నుపోటు రాజకీయాలతో ప్రతిపక్ష ప్రభుత్వాలపై కుట్రలు చేస్తుందని ఆరోపించారు. అలాంటి బీజేపీని ఈ ఎన్నికల్లో ..మిగతా 2లో



2

తమ్ముడి పాడె మోసిన

## చంద్రబాబు

తండ్రికి దహన సంస్కారాలు చేసిన నారా రోహిత్

## గ్యారెంటీల పేరుతో...

# గారడీ చేసిన కాంగ్రెస్

### ప్రభుత్వ పాలనపై ఏఐసీసీకి ఎందుకంత సంతృప్తి

### టీపీసీసీపై మండిపడ్డ కేటీఆర్



హైదరాబాద్ నవంబర్ 17 (నిఘా న్యూస్): రాష్ట్ర ప్రభుత్వ పాలనపై ఏఐసీసీ సంతృప్తిగా ఉందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. నిజంగానే రాష్ట్ర పాలనపై ఏఐసీసీ సంతృప్తి చెందిందా అని ప్రశ్నించారు. అసలు రాష్ట్రంలో పాలన అనేది ఒకటి ఉంటే కదా. ఇంతకంటే దిక్కుమాలిన ప్రకటన ఇంకోటి ఉంటదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతకీ ఏఐసీసీకి అంత సంతృప్తి ఎందుకు అని కేటీఆర్ పలు ప్రశ్నలు సంధించారు. తెలంగాణ రైతులకు సంకెళ్లు వేసినందుకా అమాయకులైన అన్నదాతలను జైలులో పెట్టినందుకా కొడంగల్‌లో బలవంతంగా భూములు గుంజుకున్నందుకా కొనుగోలు కేంద్రాల్లో రైతులను బలిపశువులను చేస్తున్నందుకా మూసీ ప్రాజెక్టులో భాగంగా వేల ఇళ్ల కూల్చివేతకు సిద్ధమైనందుకా అని విమర్శించారు. హైడ్రా ..మిగతా 2లో

# కాంగ్రెస్‌తో కేటీఆర్ మిలాఖత్

### కేసులన్నీ మాయం చేసిన కాంగ్రెస్ హై కమాండ్

గతంలో కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసును ఇలానే నీరుగార్చారు

ప్రభుత్వ చేతకానితనానికి ఇదే నిదర్శనం

తెలంగాణకు రేవంత్, కేటీఆర్ ఇద్దరు సీఎంలు

కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు



సంగారెడ్డి నవంబర్ 17 (నిఘా న్యూస్): లగచర్ల ఫార్మాసిటీకి తాము వ్యతిరేకం కాదని, అయితే రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కోరారు. సంగారెడ్డిలో ఆదివారం బండి సంజయ్ ఈ మేరకు మీడియాతో మాట్లాడారు. 'రైతులకు అన్యాయం జరగకుండా చూడాలి. రైతుల గురించి ఆలోచించకుండా దౌర్జన్యం చేయడానికి ఇది రాచరిక పాలనా గతంలో బీఆర్ఎస్ కూడా ఇలానే చేసింది. కలెక్టర్‌పై దాడి అనేది దారుణం. రైతులు కలెక్టర్‌పై దాడి చేయలేదు. ఈ దాడి వెనుక కేటీఆర్,బీఆర్ఎస్ నేతలు ఉన్నారని కాంగ్రెస్ చెప్పింది. అయినా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. ఇది ప్రభుత్వం చేతగాని తనానికి నిదర్శనం. కేటీఆర్ నక్క వినయం ప్రదర్శించి అన్ని ఛానెళ్లకు ఇంటర్వ్యూ ఇచ్చారు. కేసీఆర్ కొడుకు నటసార్వభౌముడు. కేటీఆర్ ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ హైకమాండ్‌ను కలిశారు. గతంలో కాళేశ్వరం,ఫోన్ ట్యాపింగ్ ..మిగతా 2లో



పేదల సమస్యలను మరచిన

## ఆప్ పార్టీ

### కేంద్రంపై పోరాటమే కేజ్రీవాల్ ఎజెండా

ఆప్ పార్టీకి, మంత్రి పదవికి కైలాష్ గెహ్లాట్ రాజీనామా


మద్యం కుంభకోణంలో కైలాష్ గెహ్లాట్‌ను విచారించిన ఈడీ

గెహ్లాట్ రాజీనామాను ఆహ్వానించిన బీజేపీ నేతలు

న్యూఢిల్లీ నవంబర్ 17 (నిఘా న్యూస్): ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఢిల్లీ ప్రభుత్వ రవాణా శాఖ మంత్రి కైలాష్ గెహ్లాట్ పార్టీకి, మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన పార్టీపై పలు విమర్శలు చేస్తూ, ఒక ప్రకటిన విడుదల చేశారు. కైలాష్ ఆ ప్రకటనలో పార్టీలో పలు వింత వివాదాల ఉన్నాయని, అవి అందరినీ పలు సందేహాలకు గురిచేస్తున్నాయన్నారు. ఢిల్లీ ప్రభుత్వం కేంద్రంపై పోరాటానికి ఎక్కువ సమయం కేటాయిస్తే ఢిల్లీకి నిజమైన పురోగతి ఉండదని ఇప్పుడు స్పష్టమైందన్నారు. ఆప్ నుండి విడిపోవడం తప్ప తనకు వేరే మార్గం లేదని, అందుకే తాను ఆమ్ ఆద్మీ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశానని తెలిపారు. కేంద్రంతో పోరాడడం వల్ల ..మిగతా 2లో

## మణిపూర్‌లో కర్ఫ్యూ ...

# ఇంటర్నెట్ సేవలు బంద్



ముఖ్యమంత్రి నివాసం ముట్టడికి ప్రయత్నం

మరో నలుగురు ఎమ్మెల్యేల ఇళ్లు దగ్ధం

2



2

వృద్ధుల నిర్వహణకు...

## నిబంధనలు అమలు చేయాల్సిందే

సుప్రీంకోర్టు

మహా యువత ఉద్యోగాలు...

## గుజరాత్‌కు తరలింపు

### మోడీ పదేళ్ల పాలనలో కార్పొరేట్ల పరిశ్రమలు భద్రంగా ఉన్నాయి

కీలక ప్రాజెక్టుల తరలింపు వల్లే నిరుద్యోగం శృతిమించింది

ఎన్నికల ప్రచారంలో కేంద్రంపై ప్రియాంక గాంధీ విమర్శలు



2

# నైజీరియాతో భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం



**నైజీరియా, నవంబర్ 17 (నిఘా న్యూస్):** నైజీరియాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి భారత్ అధిక ప్రాధాన్యత ఇస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. రక్షణ, ఇంధనం, వాణిజ్యం సహా పలు రంగాల్లో నైజీరియాతో సంబంధాలను పెంపొందించేందుకు భారత్ కృషి చేస్తుందని ఆయన అన్నారు. నైజీరియా అధ్యక్షుడు బొలా అహ్మద్ టినుబుతో చర్చల అనంతరం ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.

**'వాటి కోసం కలిసి పనిచేస్తాం'**

"ఉగ్రవాదం, వేర్పాటువాదం, పైరసీ, మాదకద్రవ్యాల అక్రమ రవాణా ప్రధాన సవాళ్లుగా ఉన్నాయి. వాటిని ఎదుర్కోవడానికి భారత్, నైజీరియా కలిసి పనిచేస్తూనే ఉంటాయి. నైజీరియాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి భారత్ ప్రాధాన్యం ఇస్తుంది. ఈ చర్చల తర్వాత ఇరుదేశాల సంబంధాల్లో కొత్త అధ్యాయం ప్రారంభమవుతుందని విశ్వసిస్తున్నాను. దాదాపు 60,000 మంది ప్రవాస భారతీయులు భారత్-నైజీరియా సంబంధాలకు కీలక స్తంభంగా నిలుస్తున్నారు. వారి సంక్షేమానికి భరోసా ఇచ్చినందుకు టినుబుకు ధన్యవాదాలు. గత నెల(సెప్టెంబరు)లో బీభత్సం సృష్టించిన వరదల వల్ల నష్టపోయిన నైజీరియా ప్రజల కోసం భారత్ 20 టన్నుల సహాయ సామగ్రిని పంపుతుంది. ఆఫ్రికన్ యూనియన్ జీ20లో శాశ్వత సభ్యత్వం పొందడం ఒక కీలక పరిణామం" అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. కాగా, ప్రతినిధి స్థాయి చర్చలకు ముందు భారత ప్రధాని మోదీ, నైజీరియా అధ్యక్షుడు టినుబు ప్రెసిడెన్షియల్ పరస్పరం సమావేశమయ్యారు. ప్రతినిధుల స్థాయి చర్చల అనంతరం ఇరుదేశాల మధ్య పలు ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. ప్రధాని నరేంద్ర మోదీకి మరో అరుదైన గౌరవం దక్కింది. మోదీకి నైజీరియా అత్యున్నత పురస్కారం 'ది గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది నైజర్' ప్రకటించింది. ఈ అవార్డును అందుకున్న విదేశీయుల్లో మోదీ కంటే ముందు క్వీన్ ఎలిజబెత్ మాత్రమే ఉండటం విశేషం. దీంతో భారత ప్రధానికి విదేశాల నుంచి వచ్చిన పురస్కారాల సంఖ్య 17కు చేరింది.

నైజీరియా అధ్యక్షుడు బొలా అహ్మద్ టినుబు ఆహ్వానం మేరకు మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని ఆదివారం నైజీరియాకు వెళ్లారు. ఇందులో భాగంగా ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. తర్వాత జీ-20 శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు బ్రెజిల్ వెళ్లనున్నారు. అక్కడ వివిధ సభ్య దేశాధినేతలతో భేటీ కానున్నారు. 18, 19 తేదీల్లో రియో డీ జనీరోలో జరిగే జీ20 శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొంటారు.

# ఢిల్లీకి చేరిన లగచర్ల వివాదం

మొదటి పేజీ తరువాయి...

మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి ఆదివారం వారు ఢిల్లీకి వెళ్లారు. సోమవారం జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను కలవనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సర్కార్, పోలీసులపై ఫిర్యాదు చేయనున్నారు. కొడంగల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పెద్ద అన్నదమ్ముల అరాచకాలను, ఆ రోజు పోలీసులు, వారితోపాటు వచ్చిన కొందరు 'ప్రైవేట్ సైన్యం' వికృతంగా ప్రవర్తించిన తీరును కండ్లకు కట్టినట్టు శనివారం నాడు లగచర్ల బాధితులు హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ముందు వివరించారు. పక్కమీద పడుకున్న వారిని అలాగే పెడరెక్కలు విరిచిపట్టి, కొట్టుకుంటూ వ్యాన్లలో పడేసిన దౌర్జన్యకాండను మీడియా ఎదుట బాధితులు కన్నీటి పర్యంతమవుతూ వివరించారు.

# నటి కస్తూరికి రిమాండ్

మొదటి పేజీ తరువాయి...

వ్యాఖ్యలు చేసిన కేసులో కస్తూరికి ఎగ్మోర్ కోర్టు రిమాండ్ విధించింది. బ్రాహ్మణుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, అవమానితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌తో నవంబర్ 4న చెన్నైలో నిరసన కార్యక్రమం జరిగింది. ఆ కార్యక్రమంలో నటి కస్తూరి అంతఃపురంలో సేవ చేసేందుకు వచ్చిన వారే తెలుగు వాళ్లని వ్యాఖ్యానించడం వివాదాస్పదమైంది. ఈ సందర్భంలో తెలుగు వారిపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పి ఆ మాటలు వెనక్కి తీసుకున్నానన్నారు. ఇక్కడ తెలుగు మాట్లాడేవారు అంతఃపురంలో రాజ మహిళలకు సేవ చేసేందుకు వచ్చారంటూ కామెంట్ చేయడంతో పలువురి నుంచి వ్యతిరేకత వచ్చింది. కస్తూరి వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వచ్చాయి. కస్తూరి "తమిళుల మధ్య విభజన ద్వేషపూరిత రాజకీయాలకు పాల్పడే ద్రావిడ దయాస్పోరా మోసగాళ్ల ద్వంద్వ ప్రమాణాన్ని నేను బయట పెట్టాను. డీఎంకే నాపై తెలుగు వ్యతిరేకులని నాపై దుష్ప్రచారం చేస్తోంది. నేను తెలుగువారికి వ్యతిరేకంగా మాట్లాడానంటూ ఫేక్ న్యూస్ ట్రెండ్ చేస్తున్నారు. బ్రాహ్మణ కమ్యూనిటీని వంటేరి అని పిలిచే వారు తమిళులేనా అని ప్రశ్నించాను. బ్రాహ్మణులపై ఇంత విద్వేషం ఎందుకు. వ్యక్తిగత దాడులను ఎదుర్కోలేక పోతున్నాను అని ఆమె పేర్కొంది. కస్తూరి తెలుగు వారిపై చేసిన వ్యాఖ్యలపై తమిళనాడులోని తెలుగు సంఘాలతో పాటు తెలంగాణ బీజేపీ కూడా అభ్యంతరం వ్యక్తం చేసింది. క్షమాపణలకు డిమాండ్ చేసింది. కస్తూరి క్షమాపణలు చెప్పినా తెలుగు సంఘాలు వెనక్కి తగ్గలేదు. తమిళనాడు వ్యాప్తంగా పలు జిల్లాల్లో పోలీసులకు తెలుగు సంఘాల నేతలు ఫిర్యాదు చేశారు.

# కాంగ్రెస్‌తో కేటీఆర్ మిలాఖత్

మొదటి పేజీ తరువాయి...

కేసును ఇలానే నీరు గార్చారు. ఫోన్‌ట్యాపింగ్ అనేది సిరిసిల్ల కేంద్రంగా జరిగింది. కేటీఆర్‌కు తెలియకుండా ఇది జరుగుతుందా. అప్పుడు,ఇప్పుడు సీఎం కేటీఆరే. దీపావళి బాంబులు ఎక్కడికి పోయాయి. ఫార్ములా-ఈ కేసు,ధరణి కేసు,జన్వాడ ఫామ్ హౌస్ కేసు,డ్రగ్స్ కేసు ఇవన్నీ ఎక్కడికి పోయాయి. జనాలని,మీడియాని కాంగ్రెస్, బీఆర్ఎస్ వాళ్లను పిచోళ్ళు చేస్తున్నారు. తెలంగాణకు ఇద్దరు ముఖ్యమంత్రులు ఒకరు కేటీఆర్, ఇంకొకరు రేవంత్‌రెడ్డి అని బండి సంజయ్ ఎద్దేవా చేశారు.

# గ్యారెంటీల పేరుతో... గారడీ చేసిన కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి...

పేరిట పేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నందుకా, ఏడాది కావస్తున్నా గ్యారెంటీ కార్డును పాతాళంలో పాతిపెట్టినందుకా రెండు లక్షల ఉద్యోగాల హామీ అమలును గాలికి వదిలేసినందుకా తెలంగాణ ప్రగతికి బ్రేకులు వేసి ఆర్థికంగా దివాలా తీయిస్తున్నందుకా, సంక్షేమానికి సమాధి కట్టి, అభివృద్ధికి అడ్రస్ లేకుండా చేసినందుకా తెలంగాణలోని సకల రంగాలను, సబ్బండ వర్గాలను దగా చేసినందుకా అని ప్రశ్నించారు. మొత్తంగా తెలంగాణను ఆగం చేసినందుకా, మీ అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి అంతటి సంతృప్తి అని ప్రశ్నించారు. ఢిల్లీకి అందుతున్న వేల కోట్ల మూటలు చూసి మీరెంత మురిసిపోయినా, మాటిచ్చి మోసం చేసిన ముఖ్యమంత్రిని గ్యారెంటీ కార్డు ఇచ్చి గారడీ చేసిన కాంగ్రెస్ పార్టీని చూసి, నాలుగు కోట్ల తెలంగాణ సమాజం మాత్రం రగిలిపోతోందని కేటీఆర్ అన్నారు. కనికరం లేని కాంగ్రెస్ పాలనకు కర్రుగాల్చి వాతపెడుతుందని మండిపడ్డారు.

# మహా యువత ఉద్యోగాలు... గుజరాత్‌కు తరలింపు

## మోడీ పదేళ్ల పాలనలో కార్పొరేట్ల పరిశ్రమలు భద్రంగా ఉన్నాయి
## కీలక ప్రాజెక్టుల తరలింపు వల్లే నిరుద్యోగం శృతిమించింది
## ఎన్నికల ప్రచారంలో కేంద్రంపై ప్రియాంక గాంధీ విమర్శలు



**మహారాష్ట్ర నవంబర్ 17 (నిఘా న్యూస్):** మహారాష్ట్రలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ కేంద్ర ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు. ఫాక్స్‌కాన్, ఎయిర్‌బస్ ప్రాజెక్టులను గుజరాత్‌కు తరలించడం వల్లే మహారాష్ట్ర యువతకు ఉద్యోగాలు లేకుండా పోయాయని ఆమె ఆరోపించారు. మహారాష్ట్రలో 2.5 లక్షలకు పైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ, కొత్త విషయాలను నేర్చుకుంటున్నా కూడా రాష్ట్ర ప్రభుత్వం వారికి సరైన ఉద్యోగావకాశాలు కల్పించట్లేదని మండిపడ్డారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వడంతో మహాయుతి ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని దుయ్యబట్టారు. మహారాష్ట్రలో ఉన్న సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి మహాయుతి నాయకులు 'లడ్కీ బహిన్' వంటి పథకాలను తెరమీదకు తీసుకువస్తున్నారని ప్రియాంక ఆరోపించారు. ఇకనైనా ప్రజలు వారి మాయ మాటలను నమ్మకుండా అభివృద్ధి గురించి ఆలోచించాలని, ముఖ్యంగా మహిళలు డబ్బు కోసం కాకుండా మెరుగైన జీవితం కోసం ఓటు వేయాలని ప్రియాంక పిలుపునిచ్చారు. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి (ఎంవీఏ) అధికారంలోకి వస్తే, సోయాబీన్ పంటకు క్వింటాల్‌కు రూ.7,000 కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) ఇస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఐక్యంగా ఉంటే భద్రంగా ఉండొచ్చని బీజేపీ చేస్తున్న నినాదాలు పేద ప్రజల కోసం కాదని, పెద్ద పెద్ద వ్యాపారాలు చేస్తున్న వారి మిత్రులు ఐక్యంగా ఉండాలని ఆయన సూచిస్తున్నారని ప్రియాంక అన్నారు. ఆ పార్టీ ఎవరి అభివృద్ధి గురించి కృషి చేస్తున్నారో దేశం మొత్తానికి తెలుసని పేర్కొన్నారు. పదేళ్ల మోదీ పాలనలో రైతులు, కార్మికులు కాదు వ్యాపారవేత్తల పరిశ్రమలు భద్రంగా ఉన్నాయని అన్నారు. విమానాశ్రయాలు, ఓడరేవులు, దేశంలోని పలు ప్రధాన కంపెనీలు అదానీ ఆధీనంలో ఉన్నాయని, ప్రభుత్వ విధానాలు ఒక వ్యక్తికి అనుకూలంగా ఉండేలా మోదీ మార్పులు చేస్తున్నారని ప్రియాంక ఆరోపించారు. దేశానికి చెందిన ఆస్తులను ఒకరికి కేటాయించడానికి చూపించే నిబద్ధత యువతకు ఉద్యోగాలు కల్పించడంపై కూడా ఉండాలని సూచించారు. కాంగ్రెస్ హయాంలో రాజకీయ నాయకులు ప్రజలకు జవాబుదారీగా ఉండేవారని, కానీ ప్రస్తుత మోదీ సర్కార్ పాలనలో ఈ జవాబుదారీతనం ఏమాత్రం లేకుండా పోయిందని విమర్శించారు. ఎంవీఏ అధికారంలోకి వస్తే ఉద్యోగాల కల్పన, ప్రజల అభివృద్ధే లక్ష్యంగా పరిపాలన సాగిస్తామని హామీ ఇచ్చారు. నవంబర్ 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు.

# మణిపూర్‌లో కర్ఫ్యూ... ఇంటర్నెట్ సేవలు బంద్

## ముఖ్యమంత్రి నివాసం ముట్టడికి ప్రయత్నం
## మరో నలుగురు ఎమ్మెల్యేల ఇళ్లు దగ్ధం



**మణిపూర్ నవంబర్ 17 (నిఘా న్యూస్):** మరోసారి మణిపూర్ రగిలిపోతుంది. ఇంఫాల్ లోయలోని కొన్ని ప్రాంతాల్లో పెద్ద ఎత్తున హింస చెలరేగింది. ఈ క్రమంలో ముగ్గురు భారతీయ జనతా పార్టీ, ఒక కాంగ్రెస్ ఎమ్మెల్యే నివాసాలపై దాడి చేశారు. ఆందోళనకారులు ముఖ్యమంత్రి ఎన్ బీరెన్ సింగ్ వ్యక్తిగత నివాసాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అడ్డుకున్నారు. నవంబర్ 11న భద్రతా దళాలు 10 మంది హ్మార్ పురుషులను చంపారు. ఆ ప్రదేశానికి సమీపంలోని నిర్వాసిత ప్రాంతం శిబిరం నుంచి ఆరుగురు మైతి జాతి వారు అదృశ్యమై చివరికి వారి మృతదేహాలు వెలుగులోకి వచ్చాయి. ఈ పరిణామాలు మణిపూర్‌లో తాజా హింసకు కారణమయ్యాయి. హతమైన వారిని భద్రతా దళాలు మిలిటెంట్లుగా అభివర్ణించాయి. ఈ క్రమంలో ఇంఫాల్ లోయలోని వివిధ ప్రాంతాలలో హింసాత్మక నిరసనలు చెలరేగాయి. ఫలితంగా నిరవధిక కర్ఫ్యూ విధించారు. ఇంటర్నెట్ సేవలు కూడా నిలిపివేశారు. ఇంఫాల్ లోయలోని పలు ప్రాంతాల్లో ఆందోళనకారులు బీజేపీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఇళ్లకు నిప్పుపెట్టి ఆస్తులను ధ్వంసం చేశారు. నింగ్‌తౌఖోంగ్‌లో పబ్లిక్ వర్క్స్ మంత్రి గోవిందదాస్ కొంతౌజామ్, హ్యాంగ్లామ్ బజార్‌లో బీజేపీ ఎమ్మెల్యే వై రాధేశ్యామ్, తౌబాల్ జిల్లాలో బీజేపీ ఎమ్మెల్యే పవోనమ్ బ్రోజెన్, కాంగ్రెస్ ఎమ్మెల్యే లోకేశ్వర్ ఇళ్లకు నిప్పుపెట్టినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఈ సమయంలో ఎమ్మెల్యేలు, వారి కుటుంబ సభ్యులు ఇంట్లో లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఆందోళనకారులు ఇంఫాల్ తూర్పు జిల్లాలోని లువాంగ్ సంగ్‌బామ్‌లో ఉన్న బీరెన్ సింగ్ పూర్వీకుల ఇంటిపై కూడా దాడికి ప్రయత్నించారు. అయితే, భద్రతా బలగాలు 100-200 మీటర్ల ముందుగానే వారిని అడ్డుకున్నాయి. దీంతో ఆందోళనకారులు సింగ్ ఇంటికి వెళ్లే ప్రధాన రహదారిపై టైర్లు తగలబెట్టి వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు. పరిస్థితిని అదుపు చేసేందుకు ఇంఫాల్ లోయలోని పలు జిల్లాల్లో పరిపాలన నిరవధిక కర్ఫ్యూ విధించింది. అలాగే ఇంటర్నెట్, మొబైల్ డేటా సేవలను తాత్కాలికంగా నిలిపివేశారు. ముఖ్యమంత్రి అల్లుడు, బీజేపీ ఎమ్మెల్యే రాజ్ కుమార్ ఇమో సింగ్ సహా నేతల ఇళ్లపై దాడులు జరగడంతో ఏడు జిల్లాల్లో ఇంటర్నెట్ సేవలను అధికారులు నిలిపివేశారు.

**ఉగ్రవాదులపై చర్యలు తీసుకోవాలి**

రాష్ట్రంలోని పౌర సమాజ సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న మణిపూర్ ఇంటిగ్రిటీ కోఆర్డినేషన్ కమిటీ ఉగ్రవాదులపై సైనిక చర్య తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఆరు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇటీవల మళ్లీ విధించిన సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టంను తక్షణమే తొలగించాలని కమిటీ విజ్ఞప్తి చేసింది. జిరిబామ్ పట్టణంలో ఉగ్రవాదులు కనీసం రెండు చర్చిలు, మూడు ఇళ్లకు రాత్రిపూట నిప్పు పెట్టినట్లు అధికారులు తెలిపారు. అంతేకాకుండా ఇతర నిర్మాణాలను కాల్చడానికి ప్రయత్నం చేశారు. మణిపూర్‌లో ఈ హింస, ఉద్రిక్తత రాష్ట్ర పౌరులకు తీవ్రమైన సంక్షోభాన్ని సృష్టిస్తోంది. పరిపాలన, భద్రతా బలగాలు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు ఇంకా అనేక ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి.


# తమ్ముడి పాడె మోసిన చంద్రబాబు



**చంద్రగిరి నవంబర్ 17 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ్ముడు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు అనారోగ్యంతో అసువులు బాసిన విషయాన్ని తెలుసుకొని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని విచార వదనంతో అంత్యక్రియలలో సర్వం తానై పాల్గొన్నడు. రామ్మూర్తి నాయుడు అనారోగ్యంతో హైదరాబాద్ లోని ప్రైవేట్ హాస్పిటల్ లో తుదిశ్వాస విడిచిన విషయం ఎంయల్ఏ పులివర్తి నాని పుట్టటడు దుఃఖంలో మునిగిపోయాడు. దుఃఖాన్ని ఒక పక్క దిగమింగుకుంటూ నారా వారి పల్లిలో అంత్యక్రియలకు కావలిసిన ఏర్పాట్లన్నీ దగ్గరుండి చూసుకున్నడు. తిరుపతి విమానాశ్రయం నుంచి రామ్మూర్తి నాయుడు మృతదేహాన్ని పులివర్తి నాని స్వయంగా, యువ నాయకుడు, ఐటి,విద్య శాఖామంత్రి నారా లోకేష్ తో పాటు అంబులెన్సు లో తీసుకుని నారావారి పల్లెకు చేరుకున్నారు. ఒక వైపు పలు ప్రాంతాల నుంచి వచ్చిన పముఖులను పలకరిస్తరీ చంద్రగిరి తెలుగు నేతలకు సూచనలిస్తరీ పులివర్తి నాని ముందుకు సాగారు. మధ్యాహ్నం రామ్మూర్తి నాయుడు పార్థివ దేహాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి లోకేష్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మరియు కుటుంబ సభ్యులతో కలసి పాడే మోసి రుణం తీర్చుకున్నారు. నారా రోహిత్ తండ్రికి దహన సంస్కారాలు చేశారు. స్వర్గీయ నారా రామ్మూర్తి నాయుడి పార్థివ దేహానికి పలువురు ప్రముఖులు నైనాలతో నివాళులర్పించారు. హర్యానా గవర్నర్ చండీగఢ్ రాజ్ భవన్ నుంచి భండారు సత్యనారాయణ, మహా రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్, నారావారిపల్లెలో రామ్మూర్తి నాయుడి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. అంతిమయాత్రలో పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు, అనధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు, ఇతరులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

# వ్యర్థాల నిర్వహణకు... నిబంధనలు అమలు చేయాల్సిందే

## సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ నవంబర్ 17 (నిఘా న్యూస్):** దేశ రాజధాని ఢిల్లీలో ఘన వ్యర్థాల నిర్వహణపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్-2016 అమలులో ప్రభుత్వ ఏజెన్సీలన్నీ విఫలమయ్యాయంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. స్టేక్ హోల్డర్లందరితో సమావేశం ఏర్పాటు చేసి ఈ అంశంపై చర్చించాలని సీఎస్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఢిల్లీలో 2016 నాటి నిబంధనలు సక్రమంగా అమలు చేయడం కీలకమని చెప్పింది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనం ఈ నెల 11న జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. అధికారులందరూ సమస్య పరిష్కారంపై ఏకతాటిపైకి రాలేదని, 2016 నాటి ఆదేశాల అమలుకు సంబంధించి గడువును చెప్పకపోతే, తామే కఠినమైన ఆదేశాలు జారీ చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నిబంధనలకు అనుగుణంగా కోర్టుకు నివేదిక సమర్పించాలని స్టేక్ హోల్డర్లను కోర్టు ఆదేశించింది. సమావేశం ఏర్పాటు చేసి అభిప్రాయాలను చెప్పేందుకు డిసెంబర్ 13 వరకు గడువు విధించింది. ఇతర కేసుల్లో మాదిరిగానే నిబంధనలు కాగితాలకే పరిమితమయ్యాయని పేర్కొంది. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో నిబంధనలు అమలు చేయడంలో విఫలమైతే దేశంలోని ఇతర నగరాల్లో ఏం జరుగుతుందో ఊహించవచ్చని చెప్పింది. ఈ అంశంపై విచారణను డిసెంబర్ 16వ తేదీకి వాయిదా వేసింది. ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతంలో కాలుష్యంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నది. ఈ సందర్భంగా ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో ఘన వ్యర్థాల నిర్వహణ అంశం ప్రస్తావనకు వచ్చింది. 2026 నాటికి దేశ రాజధానిలో ప్రతిరోజూ ఉత్పత్తి అయ్యే 11వేల టన్నుల ఘన వ్యర్థాలను ప్రాసెస్ చేసే సామర్థ్యాన్ని మించిపోతుందని ఢిల్లీ ఎండీసీ అక్టోబర్ 18న సుప్రీంకోర్టుకు తెలిపింది. జూలై 26న దేశ రాజధానిలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనలను సరిగ్గా అమలు చేయడంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఢిల్లీలో ప్రతిరోజూ మూడు వేల టన్నులకు పైగా ఘన వ్యర్థాలు శుద్ధి కాకుండా మిగిలి పోతున్నాయని, ఇది ప్రజారోగ్యంపై దుష్ప్రభావాలు చూపుతుందని పేర్కొంది. దేశ రాజధానిలో రోజుకు 11 వేల టన్నులకు పైగా ఘన వ్యర్థాలు ఉత్పత్తి అవుతుండగా, ప్రాసెసింగ్ ప్లాంట్ల రోజువారీ సామర్థ్యం 8,073 టన్నులు ఉందంటూ సుప్రీం కోర్టు ఎండీసిని మందలించింది.



# మోడీ, ఆదాని బందిపోటు ముఠా

మొదటి పేజీ తరువాయి...

పాతిపెట్టాలని పిలుపునిచ్చారు.

**తెలంగాణలో మాట నిలబెట్టు కోలేని కాంగ్రెస్**

జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఎన్డీఏ అభ్యర్థుల తరపున ఆయన ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆదివారం ఓ బహిరంగ సభలో మాట్లాడుతుండగాతెలంగాణ నుంచి వచ్చి స్థిరపడిన ప్రజలు ఆయనను పలకరించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ మీకు తెలుసు కదా తెలంగాణ అంటే నా గుండె ఎలా కొట్టుకుంటుందోనని అన్నారు. బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి తనకు ఇష్టమైన పాట అని గుర్తు చేశారు. తెలంగాణ పోరాటాల గడ్డ అని అన్నారు. అధికారంలోకి వస్తే మహిళలకు ప్రతీ నెల ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో మాట నిలబెట్టుకోలేక పోయిందని విమర్శించారు.

# మూసి భయం సృష్టించి తొమ్మిది మందిని పొట్టన పెట్టుకున్న రేవంత్

మొదటి పేజీ తరువాయి...

ఇండ్లు కూల్చే కార్యక్రమానికి పూనుకున్నారని కిషన్ రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వం పేదల ఇండ్ల నిర్మాణం కోసం ఏ ఒక్క కాలనీలో కూడా శంకుస్థాపన చేయలేదని, కానీ మూసీ పరివాహక ప్రాంతంలో పేదల ఇండ్లు కూల్చుతుందన్నారు. మూసీ సుందరీకరణ, పునరుజ్జీవం ప్రాజెక్టు పూర్తి కావాలంటే వేలాది మంది పేదల ఇండ్లు నేలమట్టం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. లక్షా 50వేల కోట్ల నిధులు రిజర్వ్ బ్యాంకు ఇస్తుందా? లేక ప్రభుత్వం ఎక్కడి నుంచి తెస్తుందో తెలియదు,కానీ ఇండ్లు కూల్చకుండా ప్రాజెక్టు పూర్తి చేయాలన్నారు. ముందు మూసీలో డ్రైనేజీ నీరు కలువకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇండ్లు కూలగొట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడానికేనా, కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం కోసమా ప్రభుత్వం స్పష్టం చేయాలని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ఏ రాత్రి ఏ కలవచ్చిందో కానీ రెక్కాడితే డొక్కాడని పేదలు నివాస ముంటున్న జాగపైన ఆయన కన్నుపడిందని తెలిపారు. రేవంత్ రెడ్డి దేశ వ్యతిరేక శక్తులు, సంఘ వ్యతిరేక శక్తులపై బుల్డోజర్లు ఎక్కించాలని,శంకరమ్మ లాంటి పేద ప్రజలపై కాదన్నారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజాపాలన అంటే పేదరాలు శంకరమ్మ ఇల్లు కూల్చడమా అని ప్రశ్నించారు. ముందు మూసీ పరివాహక ప్రాంతాల్లోని పేదలను ఒప్పించి మూసీ బ్యూటిఫికేషన్ చేయాలని, స్వయంగా పేద ప్రజలను కలిసి వారి అనుమతితో ప్రక్షాళన చేయాలని కిషన్ రెడ్డి సూచించారు.

# విశ్వసుందరిగా డెన్మార్క్ సుందరి

మొదటి పేజీ తరువాయి...

73వ ఎడిషన్ పోటీల్లో విజేతగా నిలిచిన విక్టోరియాకు 2023 మిస్ యూనివర్స్ షెన్నిస్ పలాసియోస్ విశ్వసుందరి కిరీటాన్ని అలంకరించింది. ఈ మిస్ యూనివర్స్ పోటీల్లో నైజీరియాకు చెందిన చిడిమ్మ అడెట్షినా మొదటి రన్నరప్‌గా నిలిచింది. మెక్సికోకు చెందిన మరియా ఫెర్నాండా బెల్ట్రాన్ రెండో రన్నరప్‌గా నిలిచింది. ఈ మిస్ యూనివర్స్ 2024 గ్రాండ్ ఫినాలేలో భారత్‌కు చెందిన రియా సింఘా కూడా పాల్గొంది. అయితే ఆమె టాప్ 30 లోనే ఆగిపోయింది.

# పేదల సమస్యలను మరచిన ఆప్ పార్టీ

మొదటి పేజీ తరువాయి...

సమయం వృధా అని కైలాష్ అభిప్రాయపడ్డారు. ఆమ్ ఆద్మీ పార్టీ కేవలం రాజకీయ ఎజెండా కోసమే పోరాడుతోందని, కేజ్రీవాల్ తన కోసం విలాసవంతమైన ఇంటిని నిర్మించుకున్నారని ఆరోపించారు. ఆమ్ ఆద్మీ పార్టీ సామాన్యుల సమస్యలపై దృష్టి పెట్టడం లేదని, తాము చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోలేకపోయామన్నారు. యమునా నదిని శుభ్రం చేయలేక పోయామని, అది నేడు అత్యంత కలుషితంగా మారిందన్నారు. ఢిల్లీలో ని సామాన్యులు కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని స్థితిలో ఉన్నారన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కైలాష్ గెహ్లాట్‌ను ఈడీ విచారించింది. మద్యం కుంభకోణంలో నిందితుడైన విజయ్ నాయర్ మంత్రి కైలాష్ గెహ్లాట్ అధికారిక నివాసంలో నివసించినట్లు ఈడీ తన ఛార్జ్ షీట్‌లో పేర్కొంది. కాగా కైలాష్ గెహ్లాట్ రాజీనామా తర్వాత బీజేపీ నేత కపిల్ మిశ్రా ఒక ప్రకటన చేశారు. మంత్రి కైలాష్ గెహ్లాట్ రాజీనామా లేఖతో పలు విషయాలు స్పష్టమయ్యాయన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీలో, ప్రభుత్వంలో కొనసాగడం అసాధ్యమైందని గెహ్లాట్ తన రాజీనామా లేఖలో స్పష్టంగా రాశారన్నారు. కైలాష్ గెహ్లాట్ తీసుకున్న ఈ చర్య స్వాగతించదగినదని కపిల్ మిశ్రా అన్నారు.

# బీరప్పగడ్డలో రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

**చిలుకానగర్, నవంబర్ 17 (నిఘా న్యూస్):** చిలుకా నగర్ డివిజన్ లోని ఈస్ట్ కళ్యాణపురి కాలనీ, బీరప్ప గడ్డలో సుమారు 63 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు పనులను డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతతో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో దశల వారిగా అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని సిసి రోడ్డు నిర్మాణంలో భాగంగా సివరేజ్ లైన్ పనులను చేపడతామని తెలిపారు. అనంతరం కార్పొరేటర్ గీత మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లోని అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేస్తూ ముందుకు సాగుతున్నామని, బీరప్ప గడ్డ ప్రాంతంలో చిన్న చిన్న సిసి రోడ్లు పనులను దశలవారీగా పూర్తి చేస్తామని దాని తోపాటు స్ట్రాం వాటర్ లైన్ లను కూడా మరమ్మత్తు చేసుకుంటూ వీలున్నచోట్ల మంచినీటి పైప్ లైన్ కూడా నూతన పైప్ లైన్ తో మారుస్తామని వివరించారు. చిల్కానగర్ డివిజన్ కి నిధులు వెచ్చించే



విషయంలో ప్రత్యేక చొరవ చూపుతూ చిల్కానగర్ డివిజన్ కి పెద్ద ఎత్తున నిధులకు సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ప్రత్యేకంగా చిల్కానగర్ డివిజన్ ప్రజల తరఫున కార్పొరేటర్ గీత ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా నిత్యం ప్రజలతో మమేకమై ప్రజల అవసరాలను గుర్తిస్తూ ప్రణాళికా బద్ధంగా పనులు చేసుకుంటూ ముందుకు సాగుతున్న కార్పొరేటర్ గీత ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో ఈస్ట్ కళ్యాణ్ పురి కాలనీ అధ్యక్షులు సతీష్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు వీ.బీ. నరసింహ, కోకొండ జగన్, ఏదుల కొండల్ రెడ్డి, ఈరెల్లి రవీందర్, ముద్దం శ్రీనివాస్, గూడూరు రమేష్, బాలకృష్ణ గౌడ్ ,బాలు, శ్యామ్ అశోక్ చారి, గణేష్, వంజరి నర్సింగ్ రావు, ఇంద్రసేనారెడ్డి,మార్క శీను, జంగయ్య యాదవ్ నవీన్ రాజు ఎండి.షఫీ ఎండీ.గౌస్ ఎండీ.అనీఫ్, మహిళ నాయకురాలు జయమ్మ, రాయలమ్మ, రూప,రమ, ఈస్ట్ కళ్యాణపురి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రత్న కుమార్ రెడ్డి ఆనంద్ రెడ్డి లత సత్యనారాయణ, నెహ్రూ నాయక్, మల్లేశం రాజశేఖర్, చెన్నయ్య మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రూప్ 3 పరీక్ష కేంద్రాలను సందర్శించిన కలెక్టర్



**నారాయణపేట, నవంబర్ 17 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని గ్రూప్-3 పరీక్ష కేంద్రాలను ఆదివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ముందుగా చిట్టెం నర్సిరెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఎంతమంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని, ఎంతమంది గైర్హాజరు అయ్యారని ఆ కళాశాల ప్రిన్సిపల్ మెర్సి వసంతను అడిగి తెలుసుకున్నారు. ఆ కేంద్రంలోని తరగతి గదులను పరిశీలించి, అభ్యర్థులకు తాగునీటి వసతి కల్పించారా లేదా అడిగారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారా లేదా చేస్తే ఎన్ని కెమెరాలను అమర్చారని అడిగి తెలుసుకున్నారు. తర్వాత కలెక్టర్ పట్టణంలోని రవితేజ టాలెంట్ స్కూల్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి తరగతి గదులను పరిశీలించారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల హాజరు శాతం నమోదు గురించి ఆ కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ తో మాట్లాడారు. టీజీపీఎస్సీ గ్రూప్-3 పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు రామప్ప విద్యార్థులు



**హన్మకొండ, నవంబర్ 17 (నిఘా న్యూస్):** హన్మకొండలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన 68వ ఎస్ జి ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి బేస్ బాల్ అండర్ 17 విభాగంలో అద్భుతమైన ప్రతిభను కనబరిచిన రామప్ప జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు శ్లేష, ప్రతిభ, రిషికేష్, హృతిక్ ఈనెల 16వ తేదీన నిర్మల్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యారని కళాశాల డైరెక్టర్ కరుణాకర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ కోచ్ కమల్, వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి,ఏవో,జోనల్ మేనేజర్ పూర్ణ చందర్ గౌడ్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం




**హబ్సిగూడ, నవంబర్ 17 (నిఘా న్యూస్):** శాఖపరమైన మరమ్మత్తులు చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా ఈనెల 18వ తేదీ సోమవారం హబ్సిగూడ సెక్షన్ పరిధిలోని 11 కె.వి. సిసిఎంబి ఫీడర్, 33/11 కె.వి ఐఐసిటి సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు హబ్సిగూడ విద్యుత్ శాఖ ఏఈ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ సమయంలో భవాని నగర్ స్ట్రీట్ నెంబరు-1.2.3, జీఎస్టీ కాలనీ శ్రీనగర్ కాలనీ హెచ్ఎంటి నగర్ స్ట్రీట్ నెంబర్ -1, రాజీవ్ నగర్, నాచారం మెయిన్ రోడ్డు, హెచ్ఎంటి కమాన్, పోలేరమ్మ దేవాలయ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వెల్లడించారు. విద్యుత్ వినియోగదారులు, వ్యాపారవేత్తలు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ గణేష్ విజ్ఞప్తి చేశారు.

## పరమేశ్వర్ రెడ్డికి సౌత్ స్వరూప్ నగర్ ప్రతినిధుల సన్మానం



**ఉప్పల్, నవంబర్ 17 (నిఘా న్యూస్):** ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ మందముల పరమేశ్వర్ రెడ్డిని ఆదివారం సౌత్ స్వరూప్ నగర్ కాలనీ పెద్దలు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సౌత్ స్వరూప్ నగర్ కాలనీ పెద్దలు నాయకులు మాట్లాడుతూ తమ కాలనీలో ఏ సమస్య వచ్చినా తెలియజేసిన వెంటనే ప్రత్యక్షంగా రంగంలోకి దిగి పరిష్కరిస్తున్న పరమేశ్వర్ రెడ్డికి ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ స్వరూప్ నగర్ కాలనీ పెద్దలు దిండి ప్రతాపరెడ్డి, టి.రమణయ్య, సంపత్ రావు, జాల శ్రీను, చింతల శంకర్, చాపల శీను, నారాయణరావు, బసిరెడ్డి, పగడాల రాము, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ చెరువులో చేప పిల్లల విడుదల



**బోడుప్పల్, నవంబర్ 17 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రా చెరువు, అల్మాస్ కుంటలో ప్రభుత్వం పంపిణీ చేసిన చేప పిల్లలను ఆదివారం వదలడం జరిగింది. బోడుప్పల్ లో మొదటి సారి ఈ పథకాన్ని వినియోగించుకోవడం జరిగిందని ముదిరాజ్ మత్స్యకార సంఘం వారు తెలిపారు. రెండు చెరువులకు గాను 35,400 చేపపిల్లలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మత్స్యకార సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వంతో కార్యకర్తలకు ఆర్థిక భరోసా

**నాయుడుపేట, నవంబర్ 17 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట మండలం సభ్యత్వంతో కార్యకర్తలకు ఆర్థిక భరోసా-టిడిపి నేత కట్టా వెంకటరమణారెడ్డి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఆర్థిక భరోసా కల్పించడం కోసం పార్టీ అధిష్ఠానం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టిందని తెలుగుదేశం పార్టీ నేత కట్టా వెంకటరమణారెడ్డి దంపతులు అన్నారు.సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ, సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు ఆదివారం నాయుడుపేట పట్టణంలోని బి ఏం ఆర్ నగర్ లో ఉన్న కట్టా వెంకట రమణారెడ్డి నివాసం వద్ద తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ప్రమాదవశాత్తు ఇబ్బందులు జరిగినప్పుడు ఆర్థిక భరోసా కల్పించడం కోసం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు,



కార్యకర్తలు సమన్వయంగా పనిచేసి సూళ్లూరుపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## అలరించిన జానపద కూచిపూడి నృత్యాలు



**ఉప్పల్, నవంబర్ 17 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో శ్రీ గీతికా కూచిపూడి డాన్స్ అకాడమీ నాట్య గురువులు లక్ష్మి అనంత కృష్ణ శిష్య బృందం చే కూచిపూడి మరియు జానపద నృత్యాలు అలరించాయి. మహా గణపతిమ్, చంద్రచూడా, ఆనంద తాండవం, గంధము పూయరుగా, అష్టపది,రాసలీల, సరస్వతి స్తుతి, అన్నమాచార్య కీర్తన, లక్ష్మి స్తుతి, శివ స్తుతి, తిల్లాన, గణేశా తాండవం శాస్త్రీయ నృత్యాలు, నాసపల్లె, మళ్ళతోట, కాళ్ళ గజ్జెలు గల్ గల్ సప్పుల్లా మొదలైన జానపద నృత్యాలను కళాకారులూ మోక్షిత్, కృతిక, ఆకాంక్ష, వింధ్య, సాత్విక, సాన్విక, ఆధ్య, చైత్రిక,స్ఫూర్తి, కీర్తన, అనన్య, హాసిని, మొదలైన అంశాలలో దాదాపుగా వంద మంది కళాకారులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం ఆవిర్భావ దినోత్సవం

## వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**రామంతాపూర్, నవంబర్ 17 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దొంతర బోయిన కృపాసాగర్ ఆధ్వర్యంలో రామంతపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ అధ్యక్షతన ఆదివారం తెలంగాణ ముదిరాజ్ సంఘం ఆవిర్భావ దినోత్సవం, నవంబర్ 21 మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకొని రూపొందించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండ ప్రకాష్ ఆదేశానుసారం ఈ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం మల్కాజ్గిరి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు దొంతర బోయిన కృపా సాగర్, రామంతపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని పేర్కొన్నారు. నవంబర్ 21న మత్స్యకారుల దినోత్సవం ముదిరాజ్ సంఘ సభ్యులు ఐక్యంగా నిలిచి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర యువత అధ్యక్షులు పండుగ బాలయ్య ముదిరాజ్, కనకయ్య, రాష్ట్ర కార్యదర్శి బొక్క శ్రీను



ముదిరాజ్, రమేష్ జోహార్ నగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సోమ నర్సింగ్ రావు, డి.రాజపాల్, జి.సురేష్, శంకరయ్య, నవీన్, హనుమంతరావు, ఎర్ర.నర్సింలు, ఎన్.కనకయ్య, ఆంజనేయులు, బి.యాకయ్య మల్కాజ్గిరి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సాంబరాజు సురేష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను సందర్శించిన సిపి

### రాచకొండ పరిధిలో 89 సెంటర్ ల్లో మొదలయిన గ్రూప్-3 పరీక్ష



**ఉప్పల్, నవంబర్ 17 (నిఘా న్యూస్):** రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఉన్న గ్రూప్ -3 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాటు చేశామని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు అన్నారు. ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 7 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసినట్లు, 2680 మంది హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్టు ఆయన తెలిపారు. దీనిలో భాగంగా ఆదివారం ఒమేగా డిగ్రీ కాలేజ్, రామంతపూర్ పాలిటెక్నిక్ కాలేజీని సందర్శించారు. అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు. సీపీతో పాటు ఎస్ఓటి డీసీపీ నరసింహారెడ్డి, ట్రాఫిక్ డీసీపీ మనోహర్, మల్కాజిరి ఏసీపీ చక్రపాణి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఉప్పల్ సీఐ ఎన్.ఎలక్షన్ రెడ్డి, ఎస్బీ సీఐ మన్మోహన్, డీఐ రామలింగారెడ్డి, ట్రాఫిక్ సీఐ లక్ష్మీ మాధవి, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# తూప్రాన్ ఆడపడుచు వెన్నెలకు అరుదైన గౌరవం

## తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి




**తూప్రాన్, నవంబర్ 17 (నిఘా న్యూస్):** ప్రజాయుద్ధ నౌక, ప్రజావాగ్గేయ కారుడు, తూప్రాన్ ముద్దుబిడ్డ గద్దర్ కుమార్తె, వెన్నెలని తెలంగాణ సాంస్కృతిక శాఖ సారథిగా ఎంపిక చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి వర్గానికి తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి ముదిరాజు కృతజ్ఞతలు తెలియజేశారు. తూప్రాన్ ఆడబిడ్డకు ఈ అరుదైన గౌరవం ప్రకటించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. గద్దర్ తెలంగాణ ఉద్యమానికి, ప్రజా ఉద్యమాలకు ఊపిరి లూదారని, తెలంగాణ ప్రజా గోసను, భాషను, యాసను, విశ్వవ్యాప్తం చేశారని వారి గౌరవార్థం వారి కుమార్తె వెన్నెలకు తెలంగాణ సాంస్కృతిక శాఖ తొలి మహిళా సారథిగా ప్రకటించి చరిత్రలో నిలిపారని తెలిపారు. ఈ గౌరవం తెలంగాణ ఆడపడుచు లందరికీ ఆదర్శప్రాయమని తూప్రాన్ ప్రజలందరికీ ఆనంద దాయకమని జ్యోతి కృష్ణ పేర్కొన్నారు. మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇందులో భాగంగానే అనేక మంది మహిళలకు రాబోయే కాలంలో మరిన్ని అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేస్తూ, ఈ సందర్భంగా వెన్నెలను అభినందిస్తు శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం



**చిలుకానగర్, నవంబర్ 17 (నిఘా న్యూస్):** శాఖపరమైన మరమ్మత్తులు చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా ఈనెల 18వ తేదీ సోమవారం 11 కెవి హేమా నగర్ ఫీడర్, 33/11 కె.వి బోడుప్పల్ సబ్స్టేషన్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ చిలుకానగర్ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆ సమయంలో గాయత్రి హిల్స్, వాసవి నగర్, మల్లయ్య నగర్, సప్తగిరి కాలనీ, రెడ్డిస్ కాలనీ, తిరుమల మెడోస్, సాన్వి అపార్ట్మెంట్స్, హేమ నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారవేత్తలు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ వినయ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# మూసీలో మురికి లేకుండా చేయడమే లక్ష్యం

- మూసీకి పునర్జీవంతో అంటురోగాలు లేని నగరం
- బీజేపీ, బీఆర్ఎస్ సహా విపక్షాలు సహకరించాలి
- మహేశ్వరం కాంగ్రెస్ ఇంచార్జ్ కెఎల్ఆర్



**బాలాపూర్, నవంబర్ 17 (నిఘా న్యూస్):** మూసీని మురికిలేకుండా, నగరంలో దోమలతో విషజ్వరాలు ప్రబలకుండా చూడడమే ప్రభుత్వం లక్ష్యమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెనగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన నమామీ గంగే మిషన్ తో గంగానదిలో మురికి నీరును శుభ్రం చేస్తున్న బీజేపీ పార్టీ తెలంగాణలో మాత్రం మూసీ పునర్జీవాన్ని వ్యతిరేకించటం ఏంటని ఆయన ప్రశ్నించారు. మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో మాట్లాడిన కేఎల్ఆర్ మూసీ మురికి నీరు వల్ల దోమల విజృంభించి హైదరాబాద్ నగరంపై దాడితో చేయటంతో మలేరియా, డెంగ్యూ, విషజ్వరాలతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీని శుభ్రపరిచి, సుందరీకరిస్తే నల్గొండ జిల్లా వరకు తాగునీరు, వాతావరణ కాలుష్యం తగ్గుతుందన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో నివసించే ప్రజలు సైతం ఆరోగ్యంగా ఉండాలంటే వారికి తగిన ఉపాధి, వసతి కల్పించి మరోచోటుకు తరలిస్తామన్నారు. ముచ్కుంద నదికి పునర్జీవం తెచ్చి కాలుష్య కారకాలు, రసాయనాలు రాకుండా చేస్తామన్నారు, కాబట్టి విపక్షాలు అనవసర రాద్ధాంతం వీడి ప్రజలను రెచ్చగొట్టవదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వనపర్తిలో ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్షలు

## పరీక్షా కేంద్రాలను సందర్శించిన కలెక్టర్




**పెబ్బేరు, నవంబర్ 17 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లాలో గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. ఆదివారం గ్రూప్-3 పరీక్షల సందర్భంగా కలెక్టర్ జిల్లాలోని అనూస్ హై స్కూల్, ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజ్, నర్సింగాయ పల్లిలోని డిగ్రీ కాలేజ్ లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి సందర్శించారు.పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లను పరిశీలించారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఎవరినీ మొబైల్ ఫోన్ అనుమతించవద్దని, పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. చీఫ్ సూపరింటెండెంట్ లు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గ్రూప్-3 పరీక్ష కోసం జిల్లాలో మొత్తం 31 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. పేపర్ 1 పరీక్ష కోసం మొత్తం 8,312 మంది అభ్యర్థులు జిల్లాలో పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా..4,612 మంది హాజరయ్యారన్నారు. 3,700 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరు అయినట్లు గ్రూప్-3 పరీక్ష రీజనల్ కోఆర్డినేటర్ రామ్ నరేష్ యాదవ్ తెలిపారు. పేపర్ 2 పరీక్షకు 4611 మంది హాజరయ్యారన్నారు. 3,701 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరు అయినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం,తాసిల్దార్ రమేష్ రెడ్డి,ఇతర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## రోలర్ స్కేటింగ్ లో బంగారు పతకం




**పెబ్బేరు, నవంబర్ 17 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండల పరిధిలోని గుమ్మడం గ్రామానికి చెందిన గడ్డం సుధాకర్ కుమారుడు ఎస్ఎస్ జె హైదరాబాదులో జరిగిన యూత్ రోలర్ స్కేటింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రశంసా పత్రము బంగారు పతకం సాధించాడు. హైదరాబాద్ లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ పోటీలో రాష్ట్రస్థాయి బహుమతి, బెస్ట్ పెర్ఫార్మెన్స్ సర్టిఫికెట్ సాధించడంతో గ్రామస్తులు, యువత అభినందించారు.

# పచ్చదనం నాశనానికి కేబుళ్లే కారణం

- బాధ్యతా రహితంగా ఏర్పాటు చేస్తున్న కేబుళ్ల సంస్థలు
- అవస్థలు పడుతున్న ప్రజలు
- కేబుల్ ఏర్పాటు చేస్తున్న వారిపై చర్యల కోసం డిమాండ్

**హైదరాబాద్, నవంబర్ 17 (నిఘా న్యూస్):** అత్యవసర పనిమీద ఇంటినుంచి బయటకొచ్చి గేటుదాటిన ఓ వ్యక్తి అప్పటివరకు లేని ఓ కేబుళ్ల గుంపు మెడకు చుట్టుకొని కింద పడి పోవాల్సిన పరిస్థితి. అంతకుముందే విద్యుత్ శాఖ సిబ్బంది కొత్త విద్యుత్ స్థంభం వేసి అక్కడున్న కేబుళ్లను అడ్డదిడ్డంగా వదిలివేయడమే అసలు సమస్యకు కారణం. అటు కేబుల్ నిర్మాణదారులు ఇటు ఈ విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యం జనానికి ప్రాణలమీదకొస్తోంది. ఈ సమస్య సగటు మనిషికంటే పర్యావరణానికి పెను విపత్తుగా పరిణమిస్తోంది. నగర జీవికి దండిగా ప్రాణవాయువు అందించేందుకు ఏపుగా పెరగాల్సిన చెట్టు గొడ్డలి వేటుకు బలై పోతోంది. దీనికి కారణం అడ్డదిద్ధంగా ఏర్పాటు చేసిన కేబుళ్లే. కేబుళ్ల దెబ్బకు చెట్ల పచ్చదనం ఆరుద్ర పురుగుల మాదిరి సంవత్సరములో ఎప్పుడోగాని తళుక్కు మనడం లేదు. దీనికి కారణం మొక్కలను అవసరం కోసం వానకాలం నాటి వేసవికాలం కొట్టేసే వ్యాపార దృక్పథం అధికారుల్లో పెరిగి పోవడమనేవాదన బలంగా వినిపిస్తోంది. గత వారం పది రోజులుగా బాగ్ లింగంపల్లి, నారాయణ గూడా, హైదర్ గూడా తదితర ప్రాంతాలతోపాటు నగరంలో అనేక చోట్ల ఈ హరిత విధ్వంసం కొనసాగుతోంది. చెట్లను అడ్డంగా నరుకుతున్న దృశ్యాలు కళ్ళముందే కనపడుతున్నా అధికారులు మాత్రం కొమ్మలు మాత్రమే కొడుతున్నారని ఉడాయిస్తున్నారు. ఆదివారం



నల్లకుంటలో విద్యుత్ సిబ్బంది స్థంభం నిర్మాణం చేసి అడ్డుగా ఉన్నాయని అత్యంత బాధ్యతరాహిత్యంగా కేబుళ్ళు కట్ చేసిపడేశారు. దీంతో ఇంటర్ నెట్ ఆగిపోయి అనేకమంది గగ్గోలు పెట్టడం విద్యుత్ సిబ్బంది బాధ్యతరాహిత్యాన్ని తెలియజేస్తోంది. మరోవైపు వేలకొద్ది డబ్బు వసూలు చేసే కేబుళ్ల సంస్థలు కేబుళ్ల ఏర్పాటు నిర్లక్ష్యాన్ని ఎండగడుతున్నారు. పర్యావరణానికి, జనానికి, సాధారణ సమాజానికి ఆటంకం కలిగించే కేబుళ్ల నిర్మాణ సంస్థలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్సీ హెచ్ రంగయ్య డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా చెట్ల నరికివేతలో కనీస ప్రమాణాలు పాటించని విద్యుత్ అధికారులు, కాంట్రాక్టర్లపై వాల్టా యాక్ట్ మేరకు కేసులు నమోదు చేయాలని రంగయ్య డిమాండ్ చేశారు.

## ట్రాఫిక్ కానిస్టేబుల్ ను నియమించండి



**చిల్లకూరు, నవంబర్ 17 (నిఘా న్యూస్):** ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గం చిల్లకూరు మండలం వరగలీ చీల్ రోడ్డు వద్ద హైవే రోడ్డు నిర్మాణం ఫ్లైఓవర్ బ్రిడ్జి కడుతున్నారు. ఇందువలన అక్కడ ట్రాఫిక్ ఎక్కువగా వుంది. గతంలో ఇక్కడ పోలీసులు ఇక్కడ ఫ్ల ఓవరెబ్రిడ్జి నిర్మాణం రోడ్డు వెడల్పు చేస్తున్నందున. ఇక్కడ ట్రాఫిక్కులో వాహనాలు ఇష్టారాజ్యంగా వాహనాలు నడుపుతూ ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగిస్తున్నారు. వాహనాలు అడ్డదిడ్డంగా నిలుపుతుండడం వలన మండల తాసిల్దార్ కార్యాలయం కి వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కార్లు బైకులు కోటచీలు రోడ్డు వద్దకు వెళ్లి తిరిగి మండల రెవెన్యూ కార్యాలయం వద్దకు తిరిగి రావాల్సి వస్తుంది. ఇక్కడ ట్రాఫిక్ లో పోలీసులను నియమించి వాహనాలను క్రమబద్ధీక రించాల్సిందిగా మండల రెవెన్యూ కార్యాలయం వద్దకు వెళ్లే ప్రజలు కోరారు. కొంతమంది భారీ వాహనాలు రోడ్డు పక్కనే ఆపుతున్నారు. ఇందువల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కావున చిల్లకూరు ఎస్సై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు విజ్ఞప్తి చేశారు.

## 13వ వార్డులో సిసి రోడ్ల నిర్మాణం

### హాజరైన తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ జ్యోతి



**తూప్రాన్, నవంబర్ 17 (నిఘా న్యూస్):** తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వ సారధి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి చొరవతో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ఎస్ డి ఎఫ్.నిధుల ద్వారా వివిధ అభివృద్ధి పనులలో భాగంగా 13వ వార్డులో ప్రజా సౌకర్యమే ప్రథమ విధిగా భావిస్తూ తూప్రాన్ పట్టణ అతి పురాతనమైన రోడ్డు మార్కెట్ గల్లీని కాలనీ వాసుల సహకారంతో రోడ్డు వెడల్పు పనులను పూర్తిచేసి, ఆదివారం నూతన సీసీ రోడ్ పనులను తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి ముదిరాజ్ పనులను చేపట్టినారు. వీరితోపాటు వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ కౌన్సిలర్లు శ్రీశైలం గౌడ్, పల్లెర్ల జ్యోతి, బాణాపురం రాజు, కుమ్మరి రఘుపతి కలిసి సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, బొల్లు నాగులు నాగరాజు గౌడ్, చిట్టిమిల అనిల్, ఉమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి



**అచ్యుతాపురం, నవంబర్ 17 (నిఘా న్యూస్):** గంజాయి మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని య లమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం అచ్చుతాపురంలో గంజాయి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా నిర్వహించిన 2కే,5కే రన్ ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అచ్చుతాపురం బ్రాండ్ ఇమేజ్ ను పెంచే కార్యక్రమాన్ని చేపడితే తన పూర్తి సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## వాకర్స్ కుటుంబ సభ్యుల వన భోజనం



**తిరుపతి, నవంబర్ 17 (నిఘా న్యూస్):** మున్సిపల్ ప్రకాశం పార్క్ వాకర్స్ అసోసియేషన్ కుటుంబ సభ్యులతో కలిసి వన భోజనం ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. వడమాల పేట బిఎం కండిగ గుట్ట మీద వెలసిన శివాలయంలో కార్తీకమాస పూజలు నిర్వహించి అనంతరం వనభోజ మహోత్సవ కార్యక్రమం అనంతరం చిన్నారి భక్తి పాటల నృత్య ప్రదర్శన మహిళలు కు మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి శ్రీ శ్రీనివాస లయన్స్ క్లబ్ తిరుపతి అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ కార్యదర్శి జగన్నాథం ఆధ్వర్యంలో చిన్నారిని సన్మానించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేసారు వాకర్స్ కుటుంబ సభ్యులందరికీ తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదమును పంచిపెట్టారు. అలాగే రానున్న నూతన సంవత్సరాన్ని గుర్తు చేసుకుని 2025 సంవత్సరం క్యాలెండర్లను శ్రీ శ్రీనివాస లయన్స్ క్లబ్ సెక్రటరీ (కార్యదర్శి) జగన్నాథం పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్క్ వాకర్స్ అధ్యక్షులు వెంకటరెడ్డి, కేశవులు, గోపి, రాజేశ్వరి, లన్స్ క్లబ్ సభ్యులు శాంతి, కమలమ్మ వాకర్స్ తదితర సభ్యులు వారి కుటుంబీకులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి.. షష్టి మహోత్సవాల అంకురార్పణ



### ముహూర్తపు రాట కార్యక్రమంలో పాల్గొన్న పల్లె వాసు దంపతులు

**బిక్కవోలు, నవంబర్ 17 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలులో శ్రీ గోలింగేశ్వర కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం షష్టి వేడుకలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అదే విధంగా ఈ సంవత్సరం కూడా షష్టి వేడుకలు ఘనంగా నిర్వహించాలని సదుద్దేశంతో ఆదివారం వేద పండితులు ఆలయ అర్చకులు కోడమంచిలి సత్యనారాయణ శర్మ సన్నిధిరాజు సుబ్రహ్మణ్య శర్మ షష్టి మహోత్సవాలకు అంకురార్పణ గావించారు. ఈ కార్యక్రమానికి యజ్ఞ కర్తలుగా తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లె శ్రీనివాసరెడ్డి పల్లె వాసు దంపతులు విశేష పూజలు గావించారని దేవాదాయ శాఖ ఆలయ అధికారి ఆకెళ్ల రామలింగ భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం షష్టి మహోత్సవాలు ఘనంగా నిర్వహించాలని దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు ఆలయకమిటీ సభ్యులతో కలిసి షష్టి వేడుకలు అంకురార్పణ చేయడం జరిగింది. అందులో భాగంగా మొదటి రోజు ముహూర్తపు రాట వేయడం జరిగిందని తదుపరి గోడ పత్రికలు విడుదల చేయటం తదుపరి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎమ్మార్వో కృష్ణ, ఎస్సై వాసంశెట్టి రవిచంద్ర, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న గవర్నర్, ప్రముఖులు

**తిరుపతి, నవంబర్ 17 (నిఘా న్యూస్):** చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, సి.యం చంద్రబాబు నాయుడు తమ్ముడు నారా రామ్మూర్తి నాయుడు అంత్యక్రియల్లో పాల్గొనడానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కు రేణిగుంట విమానాశ్రయంలో డాలర్స్ గ్రూప్ అధినేత,టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి స్వాగతం పలికారు. అదే విధంగా హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో వచ్చిన రామ్మూర్తి నాయుడు పార్థివ దేహాన్ని నారావారి పల్లెకు తీసుకువెళ్ళే ఏర్పాట్లు లో నారా లోకేష్ వెంట ఉన్నారు.అనంతరం నారావారి పల్లెలో వారి నివాసంలో నారా రామ్మూర్తి నాయుడు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు



డాలర్స్ దివాకర్ రెడ్డి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రభుత్వ అధికార లంచనాలతో అంత్య క్రియలు జరిగాయి. పాడె మోసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,లోకేష్, కుటుంబ సభ్యుల వెంట డాలర్స్ దివాకర్ రెడ్డి,మాహా రాష్ట్ర గవర్నర్ సి.పి.రాధా కృష్ణన్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, సినీ ప్రముఖులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఓ మాస్ నాయకుడిని కోల్పోయాం

### చిత్తూరు పార్లమెంటు సభ్యులు ప్రసాదరావు



**చంద్రగిరి, నవంబర్ 17 (నిఘా న్యూస్):** పార్టీకి అంకితభావంతో పనిచేయడంతో పాటు ప్రజలకు చిత్తశుద్ధితో సేవ చేసి వారి హృదయాలలో జరగని ముద్ర వేసిన ఓ మాస్ నాయకుడిని కోల్పోయామంటూ ఆవేదన వ్యక్తం చేశారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు, మాజీ ఎమ్మెల్యే నారా రామమూర్తి నాయుడు అనారోగ్య కారణంగా మృతి చెందారు. ఈ క్రమంలో ఆయన అంత్యక్రియలను, ఆదివారం, తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, చంద్రగిరి మండలం, నారావారిపల్లెలో నిర్వహించారు. అంతకు ముందు ఏపీ సీఎం చంద్రబాబు సొంతూరు నారావారి పల్లెలో ఉంచిన రామమూర్తి నాయుడి పార్థివ దేహానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పుష్పగుచ్ఛాన్ని సమర్పించి, ఘన నివాళి అర్పించారు. వెలుపలకొచ్చిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ మీడియాతో మాట్లాడారు. 1994 లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజలకు ఎనలేని సేవలు అందించారని గుర్తు చేశారు. రామమూర్తి నాయుడు చేసిన మంచి పనులను మరువలేని నియోజకవర్గ ప్రజలు. ఆయన భౌతిక కాయాన్ని చూసేందుకు తండోపతండాలుగా రావడం చూస్తుంటే, రామమూర్తి నాయుడు ఎంత గొప్ప నాయకుడో అవగతం అవుతోందని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. ఆయన మృతి నియోజకవర్గానికి తీరని లోటన్నారు. రామమూర్తి నాయుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలియజేశారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. చిత్తూరు ఎంపీ వెంట మాజీ ఎమ్మెల్యే ఏ.ఎస్ మనోహర్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కాజూరు శ్రీనివాసులు, చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టిడిపి మాజీ మండలాధ్యక్షుడు గంధమనేని రాజశేఖర్ నాయుడు, చిత్తూరు పార్లమెంటు వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు సునీల్ చౌదరి, టిడిపి యాదవ సాధికార జిల్లా అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, నాయకులు అఖిల్ తదితరులు ఉన్నారు.

## గ్రూప్-4 ఉద్యోగం సాధించిన హరీష్



**పెబ్బేరు, నవంబర్ 17 (నిఘా న్యూస్):** శ్రీ రంగాపురం మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన సేనమోని సుధాకర్-కృష్ణవేణి దంపతుల కుమారుడు హరీష్ గురువారం విడుదలయిన గ్రూప్ -4 పలితాల్లో హైదారాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై సివరేజ్ బోర్డ్ జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించాడు. దీంతో ఆయనను కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పడిన కష్టానికి ఫలితం దక్కడం చాలా ఆనందంగా ఉందని హరీష్ అన్నారు. వనపర్తి జిల్లా, శ్రీ రంగాపురం మండల కేంద్రానికి చెందిన హరీష్ గ్రూప్-4 ఉద్యోగ నియామకాల్లో హైదారాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై సివరేజ్ బోర్డ్ లో జూనియర్ అసిస్టెంట్ గా నియమితులయ్యారు. తాను 2019 నుంచి నుంచి వివిధ పోటీ పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. అందులో భాగంగా గ్రూప్ 4 పరీక్ష రాసి, ఉద్యోగం సాధించానని చెప్పారు.

## ఘనంగా ఆంజనేయుని పడిపూజ



**పెబ్బేరు, నవంబర్ 17 (నిఘా న్యూస్):** కార్తీక మాసంలో డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి శ్రీ ఆంజనేయ స్వామి మాలధారణ వేసుకుని కఠినమైన దీక్షను ప్రారంభించారు. ఇదే క్రమంలో హనుమంతుని పడిపూజ కార్యక్రమం ఏర్పాటు చేసి, మిట్ట హనుమాన్ దేవాలయం నుంచి మాస్టర్ మైండ్స్ స్కూల్ ఆవరణం వరకు ఉత్సవ విగ్రహంతో ఊరేగింపుగా తీసుకొచ్చి స్కూల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన హనుమంతుని పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. హనుమంతునికి అభిషేకాలు, అష్టోత్రాలతో ప్రత్యేక పూజలు చేసినా అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

## నేటి ప్రజావాణి రద్దు

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ



**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 17 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల లో ప్రజావాణి కార్యక్రమం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం (రేపు) ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తెలిపారు. ఈ నెల 20 వ తేదీన జిల్లా పర్యటనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా, అలాగే ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే కొనసాగుతున్నదని అధికారులు వివిధ పనుల నిమిత్తం ఆయా కార్యక్రమాల్లో జిల్లా స్థాయి అధికారులు నిమగ్నం అవుతున్న సందర్భంగా ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రజలు గమనించగలరని కోరారు.

## రామ్మూర్తి నాయుడుకి నివాళులర్పించిన చల్లాజి



**చంద్రగిరి, నవంబర్ 17 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు సోదరుడు చంద్రగిరి మాజీ శాసనసభ్యులు నారా రామ్మూర్తి నాయుడు పార్తివదేహానికి వారి స్వగ్రామం నారావారిపల్లె నందు పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి నివాళులర్పించారు.

# తిరుపతిలో 5 కే వాక్ సక్సెస్.. జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన

- తిరుపతి నగర మేయర్ డా.అర్ శిరీష
- ప్రీటర్మ్ బేబీస్ పై అవగాహన కల్పిద్దామని పిలుపు



తిరుపతి, నవంబర్ 17 (నిఘా న్యూస్): ప్రీ టర్మ్ బేబీస్ పై అవగాహన కల్పించేందుకు గాను ఆదివారం ఉదయం తిరుపతిలో నిర్వహించిన 5కే వాక్ విజయవంతం అయింది అని ఎందుకు లేట్ అవుతుంది అంకుర హాస్పిటల్ వారు తెలిపారు.ఉదయం అరున్నర గంటలకు ప్రారంభమైన 5కే వాక్ ర్యాలీ ని తిరుపతి నగర మేయర్ డా.అర్ శిరీష జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్.అర్ శిరీష మాట్లాడుతూ నెలలు నిండకముందే జన్మించిన నవజాత శిశువులను కాపాడుకునేందుకు ప్రీటర్మ్ బేబీస్ ఎదుర్కొనే సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించడం మనందరి సామాజిక బాధ్యతగా గుర్తించాలని అన్నారు. ప్రీ టర్మ్ బేబీస్ పై అవగాహన కల్పిస్తూ ఆదివారం తిరుపతి నగరంలోని తెలుగుతల్లి విగ్రహం దగ్గర నుంచి అంకుర హాస్పిటల్ వరకు 5 కే వాక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డా.శిరీష మాట్లాడుతూ అమ్మ గర్భంలో నలుసుగా మొదలై ఆపై అపురూప శిల్పంలా పండండి బిడ్డగా ఎదగడానికి మనకు నవ మాసాల గడువు ఉంటుందనీ, ఈ గడువు కంటే ముందుగానే పసిబిడ్డ భూమ్మీదికి వస్తే పలు రకాల సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందనీ, నెలలు నిండకుండానే పుట్టినప్పుడు ఆ నవజాత శిశువులో అనేక సమస్యలు కనిపించే అవకాశం ఉందని అన్నారు. ఒకప్పుడు నెలలు నిండని పిల్లలకు చికిత్స అంతంత మాత్రమే ఉండేవి. కానీ ఇప్పుడు ఆధునిక వైద్యంతో అన్ని రకాల రక్షణ ఏర్పాట్లు అందుబాటులోకి వచ్చాయని డా.శిరీష తెలిపారు. ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్ (ఐఏపీ) తిరుపతి జిల్లా అధ్యక్షులు డా.ఏఆర్ రెడ్డి మాట్లాడుతూ విలక్షణమైన మన ప్రకృతిలో ప్రతీ అంశానికి కాల వ్యవధి ఉంటున్నట్టే అమ్మ గర్భంలో బిడ్డగా ఎదిగి పరిపూర్ణమైన శిశువుగా రూపుదిద్దుకుని ఆపై మన లోకంలోకి రావడానికి నవ మాసాల సమయం పడుతుందని డా.ఏఆర్ రెడ్డి అన్నారు. అలా కాకుండా 9 నెలలకు ముందే ఆ పసిగుడ్డు ఈ లోకంలోకి వస్తే వచ్చే సమస్యలు అనేకం ఉన్నాయని అన్నారు. అందుకే ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గాను ప్రతి సంవత్సరం నవంబర్ 17న ప్రపంచ ప్రీమెచ్యూరిటీ డే జరుపుకుంటారని డా.ఏఆర్ రెడ్డి తెలిపారు. ఐఏపీ ప్రధాన కార్యదర్శి డా.వీఎస్ అంజన్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ముందస్తు జననం, నెలలు నిండని శిశువులు, వారి కుటుంబాల ఆందోళనల గురించి అవగాహన కల్పించడానికి ఈ రోజు జరుపుకుంటారని డా.వీఎస్ అంజన్ కుమార్ సూచించారు. అంకుర హాస్పిటల్స్ తిరుపతి మెడికల్ డైరెక్టర్ డా.వంశీ కృష్ణ మాట్లాడతూ ప్రతి సంవత్సరం సుమారుగా మిలియన్ల మంది పిల్లలు ముందస్తుగా పుడుతున్నారని లెక్కలు చెపుతున్నాయని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా జన్మించిన మొత్తం 10 మంది శిశువులలో ఒకరు ప్రీటర్మ్ బేబీ ఉన్నారని డా.వంశీ కృష్ణ తెలిపారు.



ప్రముఖ నియోనటాలజిస్ట్ డా.జగదీష్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల మరణాలకు అకాల పుట్టుక ప్రధాన కారణం నెలలు నిండని జననమే కారణమని తెలిపారు. 2008లో యూరోపియన్ మాతృ సంస్థలచే నవంబర్ 17న ముందస్తు జననం కోసం మొదటి అంతర్జాతీయ అవగాహన దినం రూపొందించబడిందని డా.జగదీష్ గుర్తు చేశారు. ప్రముఖ గైనకాలజిస్ట్ డా.రేష్మారెడ్డి మాట్లాడుతూ నవ జాత శిశువులను పరిరక్షించుకు నేందుకుగాను ప్రతి సంవత్సరం నవంబర్ 17న ప్రీ మెచ్యూర్ డే నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు నెలలు తక్కువగా జన్మించిన చిన్నారులను కాపాడుకోవడం కోసం ప్రస్తుతం వైద్య రంగంలో అనేక రకాల అధునాతన వైద్య సదుపాయాలు అందులో అందుబాటులోకి వచ్చాయని డాక్టర్ రేష్మా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఏపీ ట్రెజరర్ డా.సతీష్ బిల్లా,డాక్టర్ తేజస్విని,డాక్టర్ దినేష్,డాక్టర్ పృథ్వి, డాక్టర్ రవిచంద్ర, డాక్టర్ పార్థసారథి,డా.రవిచంద్ర హెడ్ న్యూరాలజిస్ట్, తదితరులు పాల్గొన్నారు.

# మూసీ నిద్ర పేరుతో కిషన్ రెడ్డి ఫోటో షూట్

- శ్రీ జిహెచ్ఎంసి ఎన్నికల్లో లబ్ధి కోసమే మొసలి కన్నీళ్లు
- శ్రీ కాంగ్రెస్ మహిళా నాయకురాలు దేవిరెడ్డి విజితా రెడ్డి,



అంబర్ పేట్, నవంబర్ 17 (నిఘా న్యూస్): రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికలను పురస్కరించుకొని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బిజెపి నేతలు మూసీ నిద్ర పేరుతో డ్రామాలు ఆడుతున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు దేవిరెడ్డి విజితారెడ్డి ఆరోపించారు. ఆదివారం బర్కత్ పురాలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచి ఉద్దేశంతో మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మద్దతు తెలుపాల్సిన బిజెపి రాజకీయ లబ్ధి కోసం మూసీ నిద్ర పేరుతో ప్రజలను పక్కదారి పట్టిస్తుందని మండిపడ్డారు. బిజెపి నాయకులు ఏసీ గదుల్లో కాదని, మూసీ నది మధ్యలో మంచం వేసుకొని పడుకోవాలని ఆమె ఎద్దేవా చేశారు. మూసీ పరిసర ప్రాంతాల ప్రజలు దుర్గంధంతో, దోమల బెడదతో గత కొన్ని ఏళ్లుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రోగాల పాలవుతున్నారని పేర్కొన్నారు. మూసీ ప్రాంత ప్రజలను, నల్గొండ జిల్లా ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం మంచి ఉద్దేశంతో ప్రక్షాళన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. దీనిని అభినందించాల్సిన బిజెపి నేతలు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లు కూలుస్తుందని బదనాం చేస్తున్నారని పేర్కొన్నారు. సబర్మతి నదిని ప్రధాని ప్రక్షాళన చేస్తే హర్షించిన బిజెపి నేతలు మూసీపై ఎందుకు ఈ వివక్షతను చూపుతున్నారని ఆమె ప్రశ్నించారు. పేదలకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశాకే తరలిస్తుందని తెలిపారు. అంబర్ పేట ప్రజలకు గత 25 ఏళ్లుగా సేవా చేస్తున్నానని చెబుతున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గత ఆరేళ్లుగా ఒక ఫ్లైఓవర్ ని పూర్తి చేయలేక పోతున్నారని ఆమె మండిపడ్డారు. మూసీ ప్రాంత ప్రజలపై కిషన్ రెడ్డికి ఎంత మాత్రం ప్రేమ లేదని కేవలం జిహెచ్ఎంసి ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ఈ మొసలి కన్నీళ్లు కారుస్తున్నారని ఆమె ఆరోపించారు.

## ఫార్ములా-4..

# ఇండియన్ రేసింగ్ చాంపియన్‌గా హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్

### డ్రైవర్ అకిల్ అలీభాయ్ గోవా

### ఏసెస్ జేప రేసింగ్ జట్టుకు ఐఆర్ఎల్ ట్రోఫీ



హైదరాబాద్, నవంబర్ 17 (నిఘా న్యూస్): ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ (ఐఆర్ఎఫ్)లో భాగంగా జరిగిన ఫార్ములా-4 ఇండియన్ చాంపియన్‌షిప్ లో హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్ డ్రైవర్ అకిల్ అలీభాయ్ చాంపియన్‌గా నిలిచాడు. ఈ సీజన్‌లో ఆరు రౌండ్లలో విజేతగా నిలిచిన అకిల్ ఆదివారం ఇక్కడి కరీ మోటార్ స్పీడ్‌వేపై జరిగిన ఫైనల్ రౌండ్ చివరి రెండు రేసుల్లో దక్షిణాఫ్రికాకు చెందిన అలీభాయ్ రెండు, మూడో స్థానాల్లో నిలిచినప్పటికీ ట్రోఫీ అవసరమైన పాయింట్లు సొంతం చేసుకున్నాడు. దాంతో ఈ సీజన్‌లో చాంపియన్‌షిప్ గెలుచుకున్నాడు. ఆఖరి రోజు జరిగిన చివరి రెండు రేసుల్లో భారత డ్రైవర్, శ్రాచి రార్ రాయల్ బెంగాల్ టైగర్స్ కు చెందిన రుహాన్ అల్వా పోడియం ఫినిష్ చేసి అలీభాయ్‌కు గట్టి పోటీ ఇచ్చాడు. రెండో రేసులో రుహాన్ 26 నిమిషాల 55.114 సెకన్లలో అగ్రస్థానంతో ముగించాడు. అకిల్ అలీభాయ్ 27 నిమిషాల14.880) సెకన్లతో రెండో స్థానం సాధించగా, డివి నందన్(భారత్, బెంగళూరు స్పీడ్‌స్టర్స్, 27:24.987సె) మూడో స్థానం దక్కించుకున్నాడు. మూడో రేసులోనూ రుహాన్ అల్వా(27:00.884 సె) మొదటి స్థానం దక్కించుకోగా అకిల్ అలీభాయ్(27:16.425 సె) మూడో స్థానం సాధించాడు. అయినా సీజన్ చాంపియన్‌షిప్‌లో రుహాన్ కంటే 29 పాయింట్ల ఆధిక్యంతో విజేతగా నిలిచాడు. 'నేను ఈ సీజన్‌ను విజయంతో ముగించాలని అనుకున్నానని, కానీ అలా జరగలేదు. అయినా ఈ సీజన్ నాకు మంచి ఫలితాన్ని ఇచ్చింది. చాంపియన్‌షిప్ గెలుచుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఈ విజయం నన్ను ఎక్కడికి తీసుకువెళుతుందో చూద్దాం' అని అకిల్ అలీభాయ్ పేర్కొన్నాడు. ఐఆర్ఎల్ విజేత గోవా ఏసెస్ జేఏ రేసింగ్ ఇండియన్ రేసింగ్ లీగ్(ఐఆర్ఎల్)లో గోవా ఏసెస్ జేఏ రేసింగ్ జట్టు చాంపియన్‌గా నిలిచింది. చివరి రేసులో ఆ జట్టు డ్రైవర్లు రౌల్ హైమాన్, గాబ్రియేలా జిల్కోవా 1, 2వ స్థానాల్లో నిలవడమే కాకుండా గోవా చాపియన్‌షిప్‌ను కైవసం చేసుకోవడంలో సహాయం చేశారు. యూకేకి చెందిన రౌల్ హైమాన్(26:39.020సె) అగ్రస్థానంతో పోడియం ముగించాడు. చెక్ రిపబ్లిక్ కు చెందిన గాబ్రియేలా జిల్కోవా(27:07.684సె) రెండో స్థానం సాధించగా భారత్‌కు చెందిన మహ్మద్ ర్యాన్(చెన్నై టర్బో రైడర్స్) (27:29.813సె) మూడో స్థానంలో నిలిచాడు. చివరి రేసును 1,వ స్థానాలతో ముగించినందుకు చాలా సంతోషంగా ఉన్నామన్నారు. మా కోసం రేసుల్లో గెలిచిన కార్లను మాకు అందించినందుకు మేము బృందానికి కృతజ్ఞతలు. వారి కృషి వల్లే మేము చాంపియన్‌షిప్‌ను గెలుచుకోగలిగాం' అని హైమన్ పేర్కొన్నాడు.

# కార్యకర్త కూతురు వివాహానికి 55 వేల ఆర్థిక సహాయం



వరంగల్, నవంబర్ 17 (నిఘా న్యూస్): వరంగల్ జిల్లాలోని నియోజకవర్గంలోని వివిధ వివాహ మహోత్సవ కార్యక్రమాలలో పాల్గొని నూతన వధూవరులను సన్నిహితులు బిజెపి నాయకులలో కలిసి ఆదివారం సత్యం ఫంక్షన్ హాల్ లో దొనికేన శ్రీవాణి, శ్రీనివాసుల కుమార్తె శ్రీనిధి గోపి ప్రీతం నూతన దంపతులను అక్షింతలు వేసి నిండు నూరేళ్లు ఉండాలని ఆశీర్వదించిన బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు స్నేహితులు తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. నమ్ముకున్న కార్యకర్తకి అండగా నిలిచిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు గత 20 సంవత్స రాలుగా తానే దేవుడు ఆయనే నా దైవం అనుకుని ఆయన గెలుపు కోసమే తన జీవితం అంకితం అంటూ అహర్నిశలు కృషి చేసిన వరంగల్ తూర్పు నియోజకవర్గం బిజెపి 40 వ డివిజన్ అధ్యక్షుడు ఆకుతోట రాజు కుమార్తె వివాహానికి 55 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసిన ప్రదీప్ రావు కార్యక్రమంలో కందిమల్ల మహేష్ తాబేటి వెంకట్ గౌడ్ కర్ణ రవి బక్కి రంజిత్ బోరిగం నాగరాజు ఆరె కార్తీక్ తాళ్లపల్లి అర్జున్ కార్యకర్తలు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలి

### ఉద్యమకారుల ఫోరం

### మండల అధ్యక్షుడు మారగోని



వలిగొండ, నవంబర్ 17 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉద్యమకారుల ఫోరం వలిగొండ మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించకుండా చిన్న చూపు చూడడంతో ఉద్యమకారులు ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. ఉద్యమకారులను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ పథకాల్లో ఒక ప్రకటన ఉద్యమకారులకు కేటాయించడం చాలా సంతోషమని ఇచ్చిన హామీలను నెరవేర్చి ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కోరారు.

# నిత్యాన్నదానానికి 20వేల విరాళం

### విశ్రాంత డిఎల్పిఓ ఎర్రగుంట్ల

### విజయ జగన్నాదరావు దంపతులు



బిక్కవోలు, నవంబర్ 17 (నిఘా న్యూస్): తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు గ్రామంలో వేంచేసియున్నా స్వయంభు శ్రీ లక్ష్మీగణపతి స్వామి వారికి కాకినాడ వాస్తవ్యులు రిటైర్డ్ డి ఎల్ పి ఒ, కాకినాడ జిల్లా బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు ఎర్రగుంట్ల విజయ జగన్నాదరావు దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు గావించి అనంతరం స్వామివారి నిత్య అన్నదానం నిమిత్తం 20 వేల రూపాయలు విరాళంగా అందజేశారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకెళ్ళ రామలింగ భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ జగన్నాధ రావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ వికేంద్రీకరణ

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



శ్రీకాకుళం, నవంబరు 17 (నిఘా న్యూస్): ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీ.జీ.ఆర్.ఎస్.) ను ఈ సోమవారం నుండి మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చునన్నారు. ప్రజలకి పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

# దుగ్గరాజుపట్నంలో అనుమానస్పద మృతి



దుగ్గరాజుపట్నం, నవంబర్ 17 (నిఘా న్యూస్): గూడూరు నియోజకవర్గం వాకాడు మండల పరిధిలో ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో చనిపోయి ఉన్నాడు. దుగ్గరాజపట్నం గ్రామం నుండి మల్లం వెళ్లు రోడ్డు పక్కన పడి సదరు వ్యక్తి భౌతిక కాయం ఉన్నది, మృతుని వివరాలు తెలియలేదు. కాబట్టి ఎవరైనా ఆచూకీ తెలిసిన వాళ్ళు వెంటనే వాకాడు పోలీసు వారికి తెలియపర్చగలరు.

# నష్టపడ్డ ప్రతి రైతునూ ఆదుకుంటాం



బెల్లంకొండ, నవంబర్ 17 (నిఘా న్యూస్): మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామంలో గత రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి ఎర్రబాలెం మేజర్ కాలువకు గండి ఏర్పడటంతో చేతికొచ్చిన వరి పంట మునగటంతో ఆదివారం తెదేపా రాష్ట్ర నాయకులు గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ వెన్నా సాంబశివరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గండి కోతకు నష్టపోయిన ప్రతి అన్నదాతకు పార్టీ ఆదుకుంటుందన్నారు. ఇప్పటికే రెండు సార్లు ఎర్రబాలెం మేజర్ కు గండి పడటం జరిగిందన్నారు.మేజర్ కాలవలో పూడిక లేక పోవడంతోనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని రైతులు తనకు తెలిపారన్నారు. ఈ సమస్యను ఎమ్మెల్యే ఎంపీల దృష్టికి తెలియపరుస్తానన్నారు. వారి వెంట గ్రామ తెదేపా నాయకులు పాల్గొన్నారు.



తాండూరు పట్టణ కేంద్రంలోని ఆదర్శనగర్ పాతకుంటలో ఉపాధ్యాయులు రవికాంత్ నూతనంగా నిర్మించిన గృహప్రవేశం ఉత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి హాజరై సత్యనారాయణ స్వామి వ్రత పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. వీరితోపాటు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ కరుణ, అజయ్ ప్రసాద్, నావంద్గి సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, నియోజకవర్గ ఉపాధ్యాయులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

*-తాండూరు, నవంబర్ 17 (నిఘా న్యూస్):*

# సూపర్ మార్కెట్ ను ప్రారంభించిన అందెల శ్రీరాములు



పహాడీషరీఫ్, నవంబర్ 17 (నిఘా న్యూస్): తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీ సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాముల యాదవ తుక్కుగూడ మున్సిపల్ చైర్ పర్సన్ బరిగెల హేమలత తో కలిసి లక్ష్మి సూపర్ మార్కెట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ రాజమోని రాజు ముదిరాజ్, జపాల భావన సుధాకర్, కొప్పుల పద్మ శివయ్య గౌడ్, బడంగ్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి ,బీజేవైఎం మున్సిపల్ అధ్యక్షులు బరిగెల రాకేష్ గౌడ్, బిజెపి బిజెవైఎం నాయకులు పాల్గొన్నారు.

# మర్రిపాడులో టిడిపి సభ్యత్వాల నమోదు




మర్రిపాడు, నవంబర్ 17 (నిఘా న్యూస్): మర్రిపాడు మండల పరిధిలోని బాలుపల్లి లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు నమోదు ప్రక్రియ ముమ్మరంగా సాగింది. తెలుగుదేశం పార్టీ నాయకులు ముప్పాళ్ళ వెంకట చౌదరి, మాలపాటి వెంకటేశ్వర్లు నాయుడు ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రజలందరూ ఉత్సాహవంతంగా పాల్గొని నమోదు ప్రక్రియ ఊపందుకోవడం శుభసూచకమని నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఐదు లక్షల భీమా కల్పించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం అందించే ప్రతి ఒక్క సేవను సద్వినియోగం చేసుకునే దిశగా ప్రజలు అడుగుల వేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన కుల గణనలో బాగంగా మా ఇంటికి కుల గణన అధికారులు వచ్చి పూర్తి వివరాలు సేకరించి కుల గణన పూర్తి చేసారని 20వ కౌన్సిలర్ జోర్క గీత తెలిపారు. అధికారులకు మేము పూర్తి సహాయ సహకారం అందించామని అలాగే కుంట్లూర్ ప్రజలందరు మీ ఇంటికి వచ్చిన కుల గణన అధికారులకు పూర్తి వివరాలను ఇచ్చి సహకరింకాలని కోరారు.

-అబ్దుల్లాపూర్ మెట్, నవంబర్ 17 (నిఘా న్యూస్):

## నేటి హీరో రామ్ చరణ్ పెద్ద దర్గా సందర్శన

**ప్రొద్దుటూరు, నవంబర్ 17 (నిఘా న్యూస్):** ప్రపంచ ప్రసిద్ధి గాంచిన కడప పెద్ద దర్గా ఉరుసు మహోత్సవాలు జరగనున్న నేపథ్యంలో 80 వ నేషనల్ ముషాయరా గజల్ ఈవెంట్ ను ప్రారంభించేందుకు ముఖ్య అతిథిగా గ్లోబల్ స్టార్ రామ్ హీరో రామ్ చరణ్ ఈ నెల 18 వతేదీ సాయంత్రం 4:30 గంటలకు కడప పెద్ద దర్గాకు వస్తున్నట్లు ప్రొద్దుటూరు పట్టణ చిరంజీవి యువత అధ్యక్షుడు రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాతూ అమీన్ పీర్ దర్గా గొప్ప చరిత్ర, ప్రాముఖ్యత, ప్రసిద్ధి గాంచిందని చెప్పారు. ఈ దర్గా ఒక పెద్ద ఆద్యాత్మిక కేంద్రమన్నారు. ప్రాంతం ఏదైనా భాష ఏదైనా మతం ఏదైనా గౌరవించడం మెగా ఫ్యామిలీ సొంత ముందున్నారు. ఏకత్వంలో భిన్నత్వం, భారతీయ తత్వం భిన్న ప్రజలకు అభిమానాన్ని పొందడం మెగా తత్త్వమన్నారు. ఈ సమావేశంలో అభిమానులు షరీఫ్, మణి, జేబి, చంద్రధర్, మధు, శ్రీను మెడికల్ రంగ, బాబూరావు ఇమామ్, తదితరులు పాల్గొన్నారు.

## భార్య గ్రూప్ త్రీ ఎగ్జామ్ రాస్తుంటే..!




బైట 10 నెలల బిడ్డను నిద్ర పుచ్చుతున్న భర్త శంకర్ అనే యువకుడు అకౌంటెంట్‌గా జాబ్ చేస్తున్నాడు. తన భార్య స్వప్న గ్రూపు పరీక్ష రాయడానికి కరీంనగర్లోని స్థానిక సిద్ధార్థ పాఠశాలలో సెంటర్ పడగా, దగ్గర్లో ఉన్న ఒక షాపు వద్ద ఉన్న చిన్న గద్దెపై కూర్చొని తమ పది నెలల అబ్బాయిని జోకొట్టి నిద్ర పుచ్చి కనిపించాడు. దీంతో మహిళల కెరీర్ ఎదుగుదలలో భర్త పాత్ర ఎంతో ముఖ్యంగా మారింది అనడానికి నిదర్శనమే ఇది అంటూ నెటిజన్లు అభినందిస్తున్నారు.

## కుటుంబ సర్వేలో.. 9.60,656 కుటుంబాల సర్వే పూర్తి

**హైదరాబాద్, నవంబర్ 17 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల సర్వే సమన్వయంతో ముమ్మరంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా, ఎనుమరేటర్లు తమకు కేటాయించిన బ్లాక్‌ల ప్రకారం ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల సర్వేను నిర్వహిస్తున్నారు. సర్వే పూర్తయిన ఫారాలను బ్లాక్ స్థాయిలో ట్రంక్ బాక్సుల్లో భద్రంగా భద్రపరుస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో సర్వేను సకాలంలో పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం రోజు రోజుకు కుటుంబాల ను అధిక సంఖ్యలో సర్వే జరుగుతోంది. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేలా, క్షేత్రస్థాయి అధికారులు పర్యటించి, ఎనుమరేటర్లకు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. దీనివల్ల సర్వే నాణ్యత మెరుగుపడుతోంది. ఈ నేపథ్యంలో ఆదివారం 1,19,400 కుటుంబాలు సర్వే కాగా, ఇప్పటి వరకు గ్రేటర్ ప్రాంతంలో మొత్తం .9,60,6566 కుటుంబాల సర్వే పూర్తయింది.

## నేటి నుంచి శ్రీవారి సేవా టికెట్ల బుకింగ్



**తిరుమల, నవంబర్ 17 (నిఘా న్యూస్):** తిరుమల శ్రీవారి భక్తులకు శుభవార్త. ఫిబ్రవరి-2025కు సంబంధించి లక్కీ వైఎస్ డిప్ (సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాద పద్మారాధనం) ఆన్లైన్ రిజిస్ట్రేషన్ నవంబర్ 18వ తేదీ ఉ.10 గంటల నుంచి నవంబర్ 20వ తేదీ ఉ.10 వరకు చేసుకోవచ్చు. లక్కీ డిప్లో పేర్లు వచ్చిన భక్తులు 20వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ పేమెంట్ చేయవచ్చనిటీటీడీ తెలిపింది.

# లంబాడి తండాలపై దాడులకు నిరసన

### ఆదిలాబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్

**తాండూరు, నవంబర్ 17 (నిఘా న్యూస్):** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని, రుద్రాల మండలంలోని లంబాడి తండాలైన లగేచర్ల గ్రామ గిరిజన లంబాడ రైతులను వేధించడం, అరెస్టు చేయడం,జైలుకు తరలించడం, మహిళలపై దౌర్జన్యం చేయడం, తదితర సంఘటనపై నిరసన వ్యక్తం చేస్తూ ఆదివారం ఉదయం ఉట్నూర్ ఐబి లోని అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇట్టి నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదిలాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ మాట్లాడుతూ లంబాడీ గిరిజనులను వేధించడం మానుకోవాలని, ఫార్మాసిటీ ఏర్పాట్లు రద్దు చేసుకోవాలని, గిరిజన లంబాడి భూములను తీసుకునే ఆలోచన విరమించుకోవాలని, జైల్లో పెట్టినటువంటి గిరిజనులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



వికారాబాద్ జిల్లా కలెక్టర్ నా పైన దాడి జరగలేదని పేర్కొన్నా, ప్రభుత్వం గిరిజన రైతులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం మానుకోవాలని, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు భారత్ చవాన్ పేర్కొన్నారు. గిరిజనులను వేధింపులు చేసే చర్యలను మానుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జైల్లో పెట్టిన వారిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు దశల వారిగా చేపడతామని ఆయన పేర్కొన్నారు. అదిలాబాద్ జిల్లా కలెక్టర్ కి మెమోరెడం సమర్పిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇట్టి నల్ల బ్యాడ్జీల నిరసన కార్యక్రమంలో లంబాడి జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ జగన్ నాయక్ అడ్వకేట్, బానోత్ రామారావు, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర నాయకులు రాథోడ్ నారాయణ, గుగ్లావత్ శ్రీరామ్ నాయక్, నేతావత్ రాందాస్ నాయక్, టిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాథోడ్ గణేష్,జిల్లా అధ్యక్షులు జాదవ్ రవి,దినేష్, జాదవ్ మధుకర్, పవర్ గంగారాం నాయక్, ఆడే దిగంబర్ భజనకరి, జె నారాయణ, జి అజయ్, జి నాను, ఆర్ రవీందర్, నూర్ సింగ్, ప్రకాష్, దత్తారాం, లాల్ సింగ్, జాదవ్ వసంత్ జాదవ్ శ్రీకాంత్, ఆర్ నగేష్, జీ నాను, సిహెచ్ సంతోష్, ఏ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడే ప్రతి ఒక్కరికీ గుర్తింపు.. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

**ప్రొద్దుటూరు, నవంబర్ 17 (నిఘాన్యూస్):** తెలుగు దేశం పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికీ పార్టీలో గుర్తింపు వుంటుందని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక నెహ్రూరోడ్డులోని టిడిపి కార్యాలయంలో ఆయన వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రొద్దుటూరు వాసి నల్లబోతుల నాగరాజును నియమించినందుకు అభినందన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి ప్రజాస్వామ్య పార్టీ అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి టిడిపి కట్టుబడి వుంటుందని, ఈ నేపథ్యంలో టిడిపి నామినేటెడ్ పదవులలో టిడిపి నుండి 50 శాతం బిసిల వారికే కేటాయించారన్నారు. రాష్ట్రంలో ఇతర ప్రాంతాల కంటే రాయలసీమ ప్రాంతంలో అన్ని వర్గాల వారికి ప్రముఖ స్థానం కల్పించడం



జరిగిందన్నారు. ఇటీవల శాసన సభలో కూడా ఉమ్మడి కడప జిల్లాలో ముగ్గురు ఎమ్మెల్యేలకు శాసనసభ విప్ లుగా సిఎం చంద్రబాబు నాయుడు కేటాయించిన విషయం తెలిసిందేనన్నారు. ప్రతి ఒక్కరికీ మంచి ఉన్నత పదవులు కేటాయించడం చంద్రబాబుకే సాధ్యమవుతుందన్నారు. వయస్సు రిత్యా తాను పెద్ద వాడిని అయినా గౌరవంగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తోటి మిత్రులు కలిసి తన బర్త్ డే ను జరుపుకోవడం తనకు సంతృప్తిని ఇచ్చిందని ఆయన వివరించారు. ఇంతకంటే గౌరవం ఎవరికి దక్కుతుందని ఆయన అన్నారు. గతంలో కంటే ప్రస్తుత సిఎం చంద్రబాబు నాయుడు ఎంతో మార్పు చూపుతున్నారనీ పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇ.వి.సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో ధాన్యం కొనుగోళ్లకు వాట్సాప్ సేవలు

**సంగారెడ్డి, నవంబర్ 17 (నిఘా న్యూస్):** రైతులు చెమటోడ్చి పండించిన ధాన్యం విక్రయించుకొనేందుకు ప్రయాస అవసరం లేదని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. హైదరాబాద్ నవంబర్ 17 (నిఘా న్యూస్) రైతు అంటే చాలు ధాన్యం కొనుగోలు చకచకా జరిగిపోతుందన్నారు. రైతన్నలు ధాన్యం విక్రయించుకొనేందుకు వాట్సాప్ సేవలు వినియోగించుకోవచ్చని వెల్లడించారు. 73373-59375 నెంబర్‌తో ఇక సేవలు ఉండనున్నాయని తెలిపారు. రైతుల సమయం వృథా కాకుండా వాట్సాప్ ద్వారా సేవలు అందిస్తామన్నారు. రైతులు నెంబర్‌కు అని సందేశం పంపగానే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా ప్రత్యేక వాయిస్‌తో సేవల వినియోగంపై మార్గదర్శకం చేస్తుందన్నారు. రైతు మొదట తన ఆధార్ నెంబర్ నమోదు చేసిన తరువాత రైతు పేరును ధృవీకరించాలని చెప్పారు. అనంతరం ధాన్యం అమ్మదలచిన కొనుగోలు కేంద్రం పేరును ఎంచుకోవాలన్నారు. తరువాత ధాన్యం అమ్మదలిచిన తారీఖుకు సంబంధించి మూడు ఆప్షన్లుంటాయన్నారు. దానిలో ఏదో ఒక తేదీని నిర్ణయించుకోవాలన్నారు. అనంతరం సమయాన్ని కూడా నిర్ణయించుకోవాలన్నారు. ఆ పైన ఎలాంటి రకం ధాన్యం అమ్మదలిచారో ప్రత్యేక ఆప్షన్ ఉంటుందన్నారు. అనంతరం వచ్చే సందేశంలో ఎంత మేర ధాన్యం బస్తాల రూపంలో అమ్మదలిచారు. అన్నది నమోదు చేయాలన్నారు. అనంతరం ఓ ప్రత్యేక సందేశం ద్వారా రైతులకు తన ధాన్యం అమ్మకం స్లాట్ బుక్ అయినట్లు షెడ్యూల్ చేయబడిన కూపన్ కోడ్ వస్తుందన్నారు. ప్రతి ఆప్షన్ కేవలం ఒక క్లిక్‌తో రైతు సులభంగా స్లాట్ బుక్ చేసుకునే విధంగా వాట్సప్ ఆప్షన్లు అందరికీ అర్థమయ్యే రీతిలో ఇవ్వడం విశేషమని పేర్కొన్నారు.

## కుల గణన చారిత్రాత్మక నిర్ణయం

### కేశంపేట్ మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల



**షాద్ నగర్, నవంబర్ 17 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కులాల సర్వేను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని కేశంపేట మండల మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు. అదివారం పాపిరెడ్డిగూడ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేలో భాగంగా వారి గృహంలో కులగనన సర్వే జరిగింది. ఈ సందర్భంగా విశాల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సర్వేలో తెలంగాణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రలోనే కులగణనపై స్పష్టమైన ప్రకటన చేశారన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**తిరుపతి, నవంబర్ 17 (నిఘా న్యూస్):** నవంబర్ 18 వతేది సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు నిర్వహించనున్నట్లు, ప్రజలు తమ స్థానిక సమస్యలపై అర్జీలు అందించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# నారా రామమూర్తి నాయుడుకి నివాళులు



ప్రొద్దుటూరు తెదేపా నాయకులు

**ప్రొద్దుటూరు, నవంబర్ 17 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు, చంద్రగిరి మాజీ శాసనసభ్యులు నారా రామమూర్తి నాయుడు మరణం పార్టీకి తీరని లోటని స్థానిక నెహ్రూరోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆదివారం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘంటించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ మహమ్మద్ గౌస్, నాయకులు ఘంటశాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాల అమలు ఎప్పుడు..?

### మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, నవంబర్ 17 (నిఘా న్యూస్):** కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందా అని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. ఆదివారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలలో కేవలం సామాజిక ఫించన్ల పెంపు మాత్రమే అమలు చేశారని, ఉచిత గ్యాస్ కూడా షరతులతో అమలు చేశారని, ఉచిత ఇసుక విషయమై కలెక్టర్ ద్వారా అధికారిక ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. గతంలో తమ పార్టీ అధికారంలో వున్న సమయంలో టిడిపి నాయకులు తాను ప్రొద్దుటూరులో అసాంఘిక కార్యక్రమాలు చేసినట్లు ఆరోపించారని, వాటిని ప్రస్తుత వారి కూటమి ప్రభుత్వ హయాంలో అయినా నిరూపించాలన్నారు. తాను ప్రభుత్వ కార్యకలాపాల నిర్వహణకు, ప్రొద్దుటూరు లో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు 6 నెలల సమయం కేటాయించానని, అంతేకానీ తాను ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి లాలూచీ పడినట్లు పలువురు చేసిన ఊహాగానాలలో నిజం ఎంతమాత్రం లేదన్నారు. తాను ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తుత ఎమ్మెల్యే తనవిగా పేర్కొంటున్నారని, వాటిని పూర్తి చేస్తే సంతోషకరమన్నారు. జగన్ ప్రభుత్వం 6లక్షల 46 వేల కోట్ల రూపాయల అప్పు చేసిందని బడ్జెట్ లో కూటమి ప్రభుత్వం తెలిపిందని, ఇందులో 4 లక్షల కోట్ల రూపాయలు 2014-19 లో చంద్రబాబు నాయుడు చేసిందే అన్నారు. జగన్ చేసిన 2లక్షల 46 వేల కోట్ల రూపాయలు ప్రజలకే ఇచ్చారని వివరించారు. ప్రొద్దుటూరు



పట్టణంతో పాటు కొత్తపల్లె, గోపవరం, సోములవారిపల్లె, దొరసాని పల్లె పంచాయతీ ప్రజలకు కలిపి 13,478 ఇల్లు, మొత్తం నియోజకవర్గానికి 23 వేల ఇళ్ళు మంజూరు చేశామని స్పష్టం చేశారు. 2014 టిడిపి ప్రభుత్వంలో టిడ్కో ఇళ్లు ఒకటి కూడా పూర్తి కాలేదన్నారు. ఇప్పటికైనా నిజాయితీగా మాట్లాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీముని పల్లె లక్ష్మిదేవి, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, కౌన్సిలర్లు లావణ్య, సత్యం, నాగేంద్ర, మునివంశీధర్ రెడ్డి, నాయకులు భీమునిపల్లె నాగరాజు, పోసా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి రోడ్డు చదును చేసి ఆక్రమణకు యత్నం

- బాచుపల్లి సర్వే నెం. 51, 52లో ప్రైవేటు వ్యక్తుల అక్రమాలు
- రెవెన్యూ అధికారులు రోడ్డు ఆక్రమణలను అడ్డుకోవాలి
- బాచుపల్లి విజయదుర్గ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల వినతి






**కుత్బుల్లాపూర్, 17 నవంబర్ (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బాచుపల్లి మండల పరిధిలోని సర్వేనెంబర్ 51, 52లో గల విజయదుర్గ నగర్ కాలనీలో జరుగుతున్న రోడ్డు ఆక్రమణలను అడ్డుకోవాలని ఆ కాలనీ ప్లాట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జిల్లా కలెక్టర్‌ను, రెవెన్యూ ఉన్నతాధికారులను కోరుతున్నారు. ఆదివారం విజయదుర్గ నగర్ ప్లాట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొందరు ప్రైవేటు వ్యక్తులు అర్ధరాత్రి వేళల్లో జేసీబీలతో రోడ్డును చదును చేసి ఆక్రమణలకు పాల్పడుతున్నారని, సర్వే నెంబర్ 48, 49కు చెందిన కొందరు బిల్డర్లు పక్క వెంచర్ కోసం తమకు సంబంధించిన స్థలం నుండి రోడ్డు చదును చేస్తున్నారని ఆరోపించారు. సుమారు 30 ఏళ్ల క్రితం నాడే తామందరం ఇక్కడ ప్లాట్లు వ్యాలిడ్ సేల్‌డీడ్ ప్రకారం కొనుగోలు చేశామని, గతంలో రెవెన్యూ అధికారులు ఇది అసైన్డ్ ల్యాండ్ అని, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేశారని, దీంతో తాము కోర్టును ఆశ్రయిస్తే స్టేటస్‌కో ఆర్డర్ ఇచ్చిందన్నారు. సర్వేనెంబర్ 51, 52 లో ఎలాంటి అర్హతలేని థర్డ్ పర్సన్స్ ఇక్కడ రోడ్ చదును చేసుకుని వెళ్తుంటే వారందరినీ అడ్డుకోవడానికి మేమందరం ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. 1997, 98 పహానీలో వెండర్ శ్రీ లక్ష్మీ హౌజింగ్ ఎంటర్ ప్రైజెస్ పేరు రెవెన్యూ రికార్డుల్లో మ్యుటేషన్ చేయబడిందని, కాలమ్ 16లో ఇవి ఇళ్ల ప్లాట్లుగా చూపించబడిందని వివరించారు. అప్పటి రికార్డుల ప్రకారం ఇది ప్రైవేటు భూమి అని పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందిన తామందరం నమ్మి కొనుగోలు చేశామని, మేము కొనుగోలు చేసినప్పుడు మా జీతాలు సుమారు రూ. 1000గా ఉండేవని, దాంట్లో నుండి రూ.400 ఈఎంఐలు కడుతూ వచ్చామని తెలిపారు. రాత్రి 12గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు రోడ్డుని చదును చేస్తున్నారని, అడిగిన వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2021లో కోర్టును ఆశ్రయించి నప్పుడు నోటీసులు ఇవ్వకుండా ఖాళీ చేయించడం చట్టవిరుద్ధం అని జడ్జి చెప్పి ఇంజక్షన్ ఆర్డరును కోర్టు క్యాన్సిల్ చేసిందన్నారు. రెవెన్యూ అధికారులు వెళ్లి ఆ స్థలాన్ని పరిశీలించి దూ ద నీడ్ ఫుల్ అని చెప్పి ఆర్డర్ కాపీలో పేర్కొన్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ప్రతీ ఒక్కటి తమ వద్ద డాక్యుమెంట్ ఎవిడెన్స్ ఉందని, రెవెన్యూ అధికారులు రికార్డులు మార్చుకుంటు వెళ్లారని, పొజిషన్‌లో ఉన్న తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని, దీంతో 2017లో హైకోర్టును ఆశ్రయించగా జస్టిస్ రామలింగేశ్వర్ రావు సర్వేనెంబర్ 51, 52 ఫైల్స్ కనబడకుండా పోయాయని కుత్బుల్లాపూర్ బాచుపల్లి ఎమ్మార్వో ఆఫీస్ అని పేర్కొన్నట్లు తెలిపారు. తాము కొనుగోలు చేసిన భూమికి సంబంధించిన అన్ని రకాల హక్కులను రెవెన్యూ అధికారులు తమకు కల్పించాలని, తమ జీవితాలు వృద్ధాప్య దశకు చేరుకున్నాయని, ఇళ్ళు నిర్మించు కోవాలనే తమ కలను ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు స్పందించి మా 400 మందికి అన్ని విధాలుగా న్యాయం చేయాలని, అదేవిధంగా రోడ్డు ఆక్రమిస్తున్న ప్రైవేటు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని విజయదుర్గ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టర్‌ను, రెవెన్యూ అధికారులను కోరారు.



## గ్రూప్-3 పరీక్షకు 50శాతమే హాజరు..?

**హైదరాబాద్, నవంబర్ 17 (నిఘా న్యూస్):** తెలంగాణ వ్యాప్తంగా 1401 ఎగ్జామ్ సెంటర్లలో ఇవాళ జరిగిన గ్రూప్-3 పరీక్ష రాసేందుకు అభ్యర్థులు అంతగా ఆసక్తి చూపలేదు. 5.36 లక్షల మంది పరీక్ష కోసం దరఖాస్తు చేసుకోగా, 76.4శాతం మంది హాల్టికెట్లు డౌన్లోడ్ చేసుకున్నారు. ఉదయం పేపర్-1కు 2,73,847 మంది, పేపర్-2కు 2,72,173 మంది మాత్రమే హాజరైనట్లు టి జి పి ఎస్ సి ప్రకటించింది. అత్యధికంగా ఆదిలాబాద్ జిల్లాలో 64 శాతం మంది పరీక్షకు హాజరయ్యారు.

## తండాలపై పోలీసుల నిఘా




**లగచర్ల, నవంబర్ 17 (నిఘా న్యూస్):** ఊరు విడిచిపెట్టి బయట తల దాచుకుంటున్న కొంతమంది యువకులు ఎప్పుడు ఎవరు వస్తారో ఎవరు పట్టుకోపోతారో తెలియని పరిస్థితి. కలెక్టర్ పై దాడి కేసులో ఇంకా కొనసాగుతున్న విచారణ. లగచెర్ల గ్రామ పరిధిలో ఉన్న మూడు తాండవాసులు పోలీసులకు భయపడి ముంబై వెళ్లిపోయారు. గిరిజన ఇండ్లకు తాళాలు కొంత మంది ఢిల్లీకు ఎస్సీ ఎస్టీ జాతీయ కమిషన్ కు ఫిర్యాదు చేయడానికి వెళ్లారు. ఇప్పటికే 30 మంది ను రిమాండ్. ప్రధాన సూత్రధారి సురేష్ ఆచూకీ ఇంకా లభించలేదు నాలుగు రాష్ట్రాలలో సురేష్ కోసం పోలీసుల గాలింపు.

## మనోహరాబాద్‌లో ప్రమోద్ పాశ్వాన్ హత్య



**మనోహరాబాద్, నవంబర్ 17 (నిఘా న్యూస్):** మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాళ్ళకల్ గ్రామ పరిధిలో శనివారం రాత్రి ప్రమోద్ పాశ్వాన్ తండ్రి జగదేవ్ హత్య జరిగింది. ఆదివారం ఉదయం నరేష్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు నమోదు చేసినట్లు తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగాకృష్ణ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ప్రమోద్ పాశ్వాన్ అనే వ్యక్తి గత ఆరు నెలలుగా కాళ్ళకల్ గ్రామంలో శ్రీరామ్ పండరి హైదరాబాద్ వారి ఇల్లును నిర్మాణం చేసే పనుల్లో ఉన్నారు. ఈ నేపథ్యంలో అదే ఇంటిలో చనిపోయిన ప్రమోద్ పాశ్వాన్ ను, బిట్టు అనే వ్యక్తి ఇతని భార్య ఆ ఇంటిలో ఉంటూ ఇంటి నిర్మాణ పనులు చేస్తున్నారు. రాత్రి ఏదో పాత తగాదాలు కక్షలు మనసులో పెట్టుకొని బిట్టు అనే వ్యక్తి ప్రమోద్ పాశ్వాన్ని పొడుగాటి కర్రతో బలంగా తలపై బాధడంతో తలకు తీవ్రమైన గాయమై చనిపోయినట్లుగా నిర్ధారించారు. జరగడంతో పుట్ట నరేష్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## అక్రమ కేసులతో అరెస్టు చేస్తే

# పార్టీ అండగా ఉంటుంది



**వెంకటగిరి, నవంబర్ 17 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గం వైసీపీ నాయకులకు ముఖ్య గమనికలి సోషల్ మీడియా పోస్టులపై అరెస్ట్ చెయ్యడానికి పోలీసులు వచ్చినప్పుడు ఈ కార్యాచరణ పాటించాలి. ముందుగా మిమ్మల్ని అరెస్టు చెయ్యడానికి వచ్చిన వారు పోలీసులు ఆ కాదా అని నిర్ధారించుకోండి. ఏ కారణం చేత మిమ్మల్ని అరెస్టు చెయ్యడానికి వచ్చారో మీ కుటుంబ సభ్యులు లేదా మీ తోటి మిత్రులు ద్వారా వారిని అడిగి తెలుసుకోండి. మీకు నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేస్తుంటే నోటీసులు ఇవ్వమని అడగండి. మీ కుటుంబ సభ్యులకు మీ మిత్రులకు చెప్పండి మిమ్మల్ని అరెస్టు చేయ్యడానికి వచ్చిన లేదా అరెస్టు చేసిన మన పార్టీ కార్యాలయంలో తెలియజేయమని చెప్పండి. ధైర్యంగా వుండండి మీకు అండగా ఉంటానని నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి భరోసా కల్పించారు. మన పార్టీ మండల ముఖ్యనాయకులును మీకు అందుబాటులో ఉండమని కోరడం జరిగింది.మీకోసం న్యాయ నిపుణులు అందుబాటులో ఉన్నారు. మన పార్టీ కార్యకర్తలు కూడా మీకు తెలిసి ఎవరైనా అరెస్టయిన వేధింపులకు గురిఅవుతున్న నా దృష్టికి గాని మన పార్టీ కార్యాలయం దృష్టికి తీసుకురండి. పార్టీ కార్యాలయంలో తెలియజేడనికి 7207792960 సంప్రదించండి.

## నకిలీ వాటర్ బాటిల్ తయారీ గోదాం పై దాడి



**ఐఎస్‌సదన్, నవంబర్ 17 (నిఘా న్యూస్):**

ఐఎస్ సదన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ వాటర్ బాటిల్, నీటి శుద్ధి కరణ తయారి కేంద్రంపై అధికారులు తనిఖీలు నిర్వహించారు. బిస్లరీ, లక్కీ రెస్టారెంట్ టేబుల్స్‌తో వాటర్ బాటిల్ తయారు చేసి నీటిని అమ్ముతున్నట్లు తెలిసింది. ప్రభుత్వం గుర్తింపు లేకుండా వాటర్ బాటిల్ లను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నకిలీ వాటర్ బాటిల్ తయారు గోదామును సీజ్ చేశారు.

## తెలంగాణలో... సగం పోలీస్ స్టేషన్లకు సీసీ కెమెరాలే లేవు

### తెలంగాణ పోలీస్ శాఖ సమాచారం యూత్ ఫర్ యాంటీ కరప్షన్ విడుదల



**హైదరాబాద్, నవంబర్ 17 (నిఘా న్యూస్):** ప్రజల కోసం పనిచేస్తున్న ప్రతి పోలీస్‌స్టేషన్ లో ఏం జరుగుతుంది. ప్రజలు న్యాయం కోసం వెళ్లినప్పుడు పోలీసులు స్పందించే తీరు, వారి బాధితులతో ఉంటున్న ప్రతి విషయం తెలియాలంటే ప్రతి పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాలు తప్పనిసరి అని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తెలిపింది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పోలీస్‌స్టేషన్ లు ఎన్ని, ఎన్ని పోలీస్‌స్టేషన్‌లో సీసీ కెమెరాలు ఉన్నాయనే సమాచారాన్ని తెలుసుకునేందుకు యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ సమాచార హక్కు చట్టం ద్వారా తెలుసు కోవడానికి తెలంగాణ రాష్ట్ర డిజిపి కార్యాలయంలోని ప్రజా సమాచార అధికారికి దరఖాస్తు చేసింది. తెలంగాణ రాష్ట్రం పోలీసు శాఖ ఇచ్చిన పోలీస్‌స్టేషన్ల సీసీ కెమెరాల సమాచారాన్ని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని సీసీటీవీ కెమెరాలు కలిగి ఉన్న పోలీస్‌స్టేషనులు - 376.సీసీ టీవీ కెమెరాల పరికరాలు సరఫరా చేయబడినప్పటికి భవనాలు నిర్మాణంలో ఉన్నందున సీసీ కెమెరాల ఇన్సలేషన్ పెండింగ్‌లో ఉన్న పోలీస్‌స్టేషన్ల సంఖ్య 2.రాష్ట్రంలో సీసీటీవీ కెమెరాలు లేని పోలీస్‌స్టేషన్లు 396. ఈ 396 పోలీస్ స్టేషన్లలో కూడా సీసీటీవీ కెమెరాలు నిర్మించే ప్రాసెస్‌లో ఉన్నట్లు తెలిపారు. ఈ సమాచారాన్ని ఐటీ అండ్ సీ రీజియన్ రాచకొండ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అందజేశారు.



కార్తీక మాసం ఒక విశేషమైన మాసం ఈ మాసంలో వనభోజనం, కార్తీక దీపోత్సవం ,నదీ స్నానానికి ప్రతీక. ఈ సందర్భంగా ప్రత్యేక వనభోజన కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ప్రభాకర్ కీసర వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భోజన తాంబూలాలను స్వీకరించి దీపోత్సవంలో పాల్గొని పవిత్ర వృక్షాలను పూజించారు. యజ్ఞ హెూమాలలో మహిళలు పాల్గొన్నారు.

- కీసర నవంబర్ 17 (నిఘా న్యూస్):



ఈ నెల 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు అమెరికా కాలిఫోర్నియాలో జరిగిన 6వ అంతర్జాతీయ క్యారం పోటీలలో పెట్రోలియమ్ స్పోర్ట్స్ బోర్డుకు చెందిన కే.శ్రీనివాస్ చరిత్ర సృష్టించారు. పురుషుల సింగిల్స్, పురుషుల డబుల్స్ టీం ఛాంపియన్షిప్ లో ఆయన మొదటి స్థానంలో నిలిచి భారతదేశం తరఫున మూడు బంగారు పతకాలు సాధించారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన కే. శ్రీనివాస్ మన దేశం తరఫున ప్రపంచ విజేతగా నిలవడం క్యారం అసోసియేషన్ అఫ్ తెలంగాణ కు గర్వ కారణమని ప్రధాన కార్యదర్శి ఎస్. మదన్ రాజ్,ఉపాధ్యక్షులు ఉప్పు సుధాకర్ తెలిపారు.

- అంబర్ పేట్ నవంబర్ 17(నిఘా న్యూస్):

## బిఆర్ఎస్‌పై తాటి విసుర్లు

- పబ్లిక్‌లో పెట్టాల్సిన మీటింగ్ తోటల్లో పెట్టుకుంటున్నారు
- పార్టీలో సముచిత గౌరవం సమాచారం, స్థానం లేదు
- ఇలాగే ఉంటే నా దారి నేను చూసుకుంటా



దమ్మపేట, నవంబర్ 17 (నిఘా న్యూస్): దమ్మపేట మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ నాయకుడు తాటి వెంకటేశ్వర్లు నివాసం వద్ద ఆదివారం సాయంత్రం ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సొంత పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు.మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా ట్రైకార్ చైర్మన్ గా పనిచేసిన నాకు పార్టీలో కనీస గౌరవం లేదు.పార్టీ కార్యక్రమాలపై కనీస సమాచారం లేదు. పబ్లిక్ లో పెట్టాల్సిన మీటింగ్ తోటల్లో పెట్టుకుంటున్నారు. ఈ పద్ధతి ఇలానే కొనసాగితే పార్టీకే నష్టం. తనకు సముచిత గౌరవం ఇవ్వకుంటే నా దారి నేను చూసుకుంటా అంటూ వ్యాఖ్యానించారు. గతంలో తనని రాజకీయంగా అణగ దొక్కింది,ఈ మండల నాయకులే అంటూ మంత్రి తుమ్మలను ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు.

# సూపర్ సిక్స్ పథకాల అమలు ఎప్పుడు..?

### మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, నవంబర్ 17 (నిఘా న్యూస్):** కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందా అని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. ఆదివారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలలో కేవలం సామాజిక ఫింఛన్ల పెంపు మాత్రమే అమలు చేశారని, ఉచిత గ్యాస్ కూడా షరతులతో అమలు చేశారని, ఉచిత ఇసుక విషయమై కలెక్టర్ ద్వారా అధికారిక ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. గతంలో తమ పార్టీ అధికారంలో వున్న సమయంలో టిడిపి నాయకులు తాను ప్రొద్దుటూరులో అసాంఘిక కార్యక్రమాలు చేసినట్లు ఆరోపించారని, వాటిని ప్రస్తుత వారి కూటమి ప్రభుత్వ హయాంలో అయినా నిరూపించాలన్నారు. తాను ప్రభుత్వ కార్యకలాపాల నిర్వహణకు, ప్రొద్దుటూరు లో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు 6 నెలల సమయం కేటాయించానని, అంతేకానీ తాను ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి లాలూచీ పడినట్లు పలువురు చేసిన ఊహాగానాలలో నిజం ఎంతమాత్రం లేదన్నారు. తాను ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తుత ఎమ్మెల్యే తనవిగా పేర్కొంటున్నారని, వాటిని పూర్తి చేస్తే సంతోషకర మన్నారు. జగన్ ప్రభుత్వం 6లక్షల 46 వేల కోట్ల రూపాయల అప్పు చేసిందని బడ్జెట్ లో కూటమి ప్రభుత్వం తెలిపిందని, ఇందులో 4 లక్షల కోట్ల రూపాయలు 2014-19 లో చంద్రబాబు నాయుడు చేసిందే అన్నారు. జగన్ చేసిన 2లక్షల 46 వేల కోట్ల రూపాయలు ప్రజలకే ఇచ్చారని వివరించారు. ప్రొద్దుటూరు పట్టణంతో పాటు కొత్తపల్లె, గోపవరం, సోములవారిపల్లె, దొరసాని పల్లె పంచాయతీ ప్రజలకు కలిపి 13,478 ఇల్లు, మొత్తం నియోజకవర్గానికి 23 వేల ఇళ్ళు మంజూరు చేశామని స్పష్టం చేశారు. 2014 టిడిపి ప్రభుత్వంలో టిడ్కో ఇళ్లు ఒకటి కూడా పూర్తి కాలేదన్నారు. ఇప్పటికైనా నిజాయితీగా మాట్లాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీముని పల్లె లక్ష్మిదేవి, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, కౌన్సిలర్లు లావణ్య, సత్యం, నాగేంద్ర, మునివంశీధర్ రెడ్డి, నాయకులు భీమునిపల్లె నాగరాజు, పోసా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com